
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక


తెలుగు

3rd ANNIVERSARY



CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 19 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 292/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## కనకదాస బోధనలు నేటికీ అనుసరణీయం

- సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిది
- కనకదాస రాయలసీమలోనూ కుల వ్యవస్థ, అసమానతలపై చైతన్యం తీసుకొచ్చిన సామాజిక తత్త్వవేత్త
- బీసీలు, వారి సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, వారి ఉన్నతి కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలి
- భక్తి మార్గంలో ఆయన చేసిన బోధనలు నేటికీ అనుసరణీయం
- గురు కనకదాస బోధనలు సమాజాన్ని సక్రమ మార్గంలో నడిపించేందుకు ఉపకరిస్తాయి
- కనకదాస జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

సంఘ సంస్కర్త, కవి, గాయకుడు, కృష్ణతత్వ భక్తుడు గురు కనకదాస జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

**అమరావతి:** సంఘ సంస్కర్త, కవి, గాయకుడు, కృష్ణతత్వ భక్తుడు గురు కనకదాస జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. కర్ణాటకలో జన్మించిన గురు కనకదాస రాయలసీమలోనూ కుల వ్యవస్థ, అసమానతలపై చైతన్యం తీసుకొచ్చిన సామాజిక తత్త్వవేత్త అని కొనియాడారు. బీసీలు, వారి సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, వారి ఉన్నతి కోసం ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన అవసరం గుర్తు చేసిన మహనీయుడు కనకదాస.. అని ..2వ పేజీలో

# వైసీపీలో నెం.2 ఆయనేనా..?

## పార్టీ అధినేత వైఎస్ జగన్ ఫుల్ క్లారిటీ..! ... వైసీపీలో మళ్ళీ పాత నాయకత్వానికి పెద్ద పీట



- 2019 సార్వత్రిక ఎన్నికల ముందు వైసీపీని ముందుండి నడిపించిన వైఎస్ జగన్..
- వైసిపి తరపున అన్ని తానై పార్టీని ముందుకు నడిపారు సజ్జల..
- ఓ రకంగా పార్టీకి సంబంధించిన కీలక విషయాల్లో సజ్జల నిర్ణయమే ఫైనల్ అయ్యింది
- రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీకి సంబంధించిన వ్యవహారాలన్నీ సజ్జల కనుసన్నల్లో నడిచాయి
- కీలక విషయాల్లో జగన్ ఆదేశాల మేరకు సజ్జల పార్టీని ముందుకు నడిపారు
- పార్టీ నేతల మధ్య అంతర్గత విభేదాలు పరిష్కరించడంలోనూ సజ్జలది కీ రోల్
- ప్రతిపక్షంలో ఉన్న టిడిపికి పార్టీపరంగా కౌంటర్ ఇవ్వడంలోనూ సజ్జల యాక్టివ్ రోల్
- 2024 ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత ఏపీలో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి
- సజ్జలపై సొంత పార్టీకి చెందిన నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు..
- పార్టీ ఓటమికి కారణం సజ్జల రామకృష్ణారెడ్డి అంటూ కొందరు వైసీపీ నేతలు విమర్శలు
- ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందడంతో సజ్జల టార్గెట్గా సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు
- పార్టీలో నెలకొన్న విబేధాలకు సజ్జలే కారణమని కొందరు నేతలు ఆరోపణలు
- సజ్జలను వైఎస్ జగన్ పక్కన పెట్టారని సొంత పార్టీతో పాటు ఏపీ రాజకీయ వర్గాల్లో ప్రచారం

2 లో

గత ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రాధాన్యత తగ్గిందా? ఇప్పుడు పార్టీలో నెం.2 ఎవరు? తదితర ప్రశ్నలకు వైసీపీ అధిష్టానం నుంచి స్పష్టమైన సమాధానం వచ్చేసింది.

వైసీపీలో మళ్ళీ పాత నాయకత్వానికి పెద్ద పీట వేస్తూ.. పార్టీని ఏకతాటిపైకి తెచ్చేలా ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల ముందు వైసీపీని ముందుండి నడిపించిన వైఎస్ జగన్.. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పార్టీ బాధ్యతలను మొత్తాన్ని తనకు నమ్మిన బంటుగా ఉన్న సజ్జలకు అప్పగించారు. ఈ నేపథ్యంలో వైసిపి తరపున అన్ని తానై పార్టీని ముందుకు నడిపారు. ఓ రకంగా పార్టీకి సంబంధించిన కీలక విషయాల్లో సజ్జల నిర్ణయమే ఫైనల్ అయ్యింది. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీకి సంబంధించిన వ్యవహారాలన్నీ సజ్జల కనుసన్నల్లో నడిచాయి. కీలక విషయాల్లో జగన్ ఆదేశాల మేరకు సజ్జల




## ఏడు కీలక బిల్లులకు... ఏపీ శాసనసభ ఆమోదం

- ఎంతమంది పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం
- కల్పించేలా నిబంధనలు మారుస్తూ తీసుకొచ్చిన బిల్లు సభ ఆమోదం
- ఎన్టీఆర్ హెల్ వర్సిటీ సవరణ బిల్లు-2024, ఆయుర్వేదిక్
- హెూమియోపతి మెడికల్ ప్రాక్టిషనర్స్ చట్ట సవరణ
- ఏపీ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ
- బిల్లు-2024 బిల్లులను శాసనసభ ఆమోదించింది
- ఏపీ సహకార సంఘం సవరణ బిల్లు-2024నూ శాసనసభ ఆమోదించింది
- స్పీకర్ అయ్యన్న పాత్రుడు శాసనసభను మంగళవారానికి వాయిదా

2 లో

ఏపీ పంచాయతీరాజ్ సవరణ బిల్లు -2024, ఏపీ మున్సిపల్ సవరణ బిల్లు -2024, ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లు-2024 తదితర ఏడు కీలక బిల్లులకు ఏపీ శాసనసభ ఆమోదం తెలిపింది

**అమరావతి:** ఏపీ పంచాయతీరాజ్ సవరణ బిల్లు-2024, ఏపీ మున్సిపల్ సవరణ బిల్లు-2024, ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లు-2024 తదితర ఏడు కీలక బిల్లులకు ఏపీ శాసనసభ ఆమోదం తెలిపింది. ఎంతమంది పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించేలా నిబంధనలు మారుస్తూ తీసుకొచ్చిన బిల్లు సభ ఆమోదం



ఇమామ్‌లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం

## కొనసాగిస్తాం

- పలువురు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం
- ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం తెదేపా ప్రభుత్వమే ప్రారంభించింది
- ముస్లింలు హజ్ యాత్రకు వెళ్తే ఇచ్చే ఆర్థిక సాయాన్ని కొనసాగిస్తాం
- గతంలో యాత్రకు వెళ్లి వచ్చినవారికి ఇవ్వాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేస్తాం
- విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారికే రూ.లక్ష అందజేస్తాం

: ఏపీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్

**అమరావతి:** ఇమామ్‌లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం ఇవ్వడాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని ఏపీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో ఈ మేరకు ఆయన వెల్లడించారు. పలువురు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం తెదేపా ప్రభుత్వమే ప్రారంభించిదని గుర్తుచేశారు. ముస్లింలు హజ్ యాత్రకు వెళ్తే ఇచ్చే ఆర్థిక సాయాన్ని కొనసాగిస్తామన్నారు. గతంలో యాత్రకు వెళ్లి వచ్చినవారికి ఇవ్వాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేస్తామని చెప్పారు. విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారికే రూ.లక్ష అందజేస్తామని ఫరూక్ తెలిపారు.

# శ్రీవారి భక్తులకు... గుడ్ న్యూస్..!!

టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. తిరుమలలో రాజకీయాలు మాట్లాడటంపై నిషేధం విధించింది. అంతేకాదు ఇకపై గంటలకు గంటలు అంటే శ్రీవారి దర్శనానికి 20 నుంచి 30 గంటలు ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా రెండు, మూడు గంటల్లోనే స్వామివారి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

- 2,3 గంటల్లోనే సర్వదర్శనం పూర్తి అయ్యేలా చర్యలు..
- టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది
- తిరుమలలో రాజకీయాలు మాట్లాడటంపై నిషేధం విధించింది
- ఎవరైనా అతిక్రమిస్తే కేసులు పెడతాం..
- అంతేకాదు తిరుమలలో అతిథి గృహాలకు సొంతపేర్లు పెట్టరాదన్నారు
- తిరుమలలో శారదాపీఠం పూర్తిగా నిబంధనలు అతిక్రమించింది
- విశాఖ శారదాపీఠం లీజు రద్దు చేసి స్థలాన్ని తిరిగి తీసుకుంటాం
- శారదాపీఠం భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నాం
- అన్యమత ఉద్యోగుల సేవలకు చెక్ - శ్రీవాణి ట్రస్ట్ అకౌంట్ రద్దు
- టీటీడీలో పనిచేసే అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి బదిలీ చేస్తాం
- శ్రీవాణి ట్రస్ట్ అకౌంట్‌ను ఆలయ ప్రధాన ఖాతాకే అనుసంధానం చేస్తాం
- టీటీడీ చైర్మన్ బీఆర్. నాయుడు

..2వ పేజీలో



తిరుమలలో కొత్తగా ఏర్పడి టీటీడీ పాలకమండలి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ చైర్మన్ బీఆర్. నాయుడు వెల్లడిస్తూ.. శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్ చెప్పారు. శ్రీవారి దర్శనం కోసం సర్వ దర్శనంలో వెళ్ళే భక్తులు తక్కువ సమయంలోనే దర్శనం చేసుకునే విధంగా సరికొత్త విధానం తీసుకుని రాన్నామని చెప్పారు. ఇకపై పవిత్ర క్షేత్రం తిరుమలలో రాజకీయాలు మాట్లాడటంపై నిషేధం అని చెప్పారు. ఎవరైనా అతిక్రమిస్తే కేసులు పెడతామని చెప్పారు. అంతేకాదు తిరుమలలో అతిథి గృహాలకు సొంతపేర్లు పెట్టరాదన్నారు. తిరుమలలో శారదాపీఠం పూర్తిగా నిబంధనలు అతిక్రమించింది.. కనుక విశాఖ శారదాపీఠం లీజు రద్దు చేసి స్థలాన్ని తిరిగి తీసుకుంటామని శారదాపీఠం భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని

సూర్య
మంగళవారం 19 నవంబర్, 2024

# వైసీపీలో నెం.2 ఆయనేనా..?

**(మొదటిపేజి తరువాయి)** పార్టీని ముందుకు నడిపారు. పార్టీ నేతల మధ్య అంతర్గత విభేదాలు పరిష్కరించడంలోనూ సజ్జల కీ రోల్ ప్లే చేశారు. ప్రతిపక్షంలో ఉన్న టిడిపికి పార్టీపరంగా కౌంటర్ ఇవ్వడంలోనూ సజ్జల యాక్టివ్ రోల్ పోషించారు.

**జగన్ పక్కన పెట్టేశారని ప్రచారం..** 2024 ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత ఏపీలో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. సజ్జలపై సొంత పార్టీకి చెందిన నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీ ఓటమికి కారణం సజ్జల రామకృష్ణారెడ్డి అంటూ కొందరు వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఓ రకంగా ఎన్నికలకు ముందు నుంచే కొందరు నేతలు సజ్జలను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. వైసీపీలో సజ్జల తప్ప ఏ ఒక్కరు కూడా పార్టీ అధినేత జగన్‌ను కలిసేందుకు అవకాశం లేకుండా పోయిందంటూ గత ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడ్డ కొందరు నేతలు ఆరోపించారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందడంతో సజ్జల టార్గెట్గా సొంత పార్టీ నేతల నుంచి విమర్శల తీవ్రత మరింత పెరిగింది. పార్టీలో నెలకొన్న విబేధాలకు సజ్జలే కారణమని కొందరు నేతలు ఆరోపించారు. సజ్జలతో పాటు ఆయన కుమారుడైన సజ్జల భార్గవరెడ్డిపై కూడా సోషల్ మీడియా వేదికగా విమర్శలు వచ్చాయి. ఎన్నికల ఫలితాలు వెల్లడైన నాటి నుంచి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న సజ్జల మీడియా ముందుకు చాలా తక్కువ సందర్భాల్లోనే వచ్చారు. మీడియా సమావేశాలే కాదు.. పార్టీకి సంబంధించిన సమావేశాలను ఆయన పెద్దగా నిర్వహించలేదు. దీంతో సజ్జలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి పక్కన పెట్టారని సొంత పార్టీతో పాటు ఏపీ రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరిగింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత సజ్జల పత్తా లేకుండా పోయారని పెద్ద చర్చ నడుస్తోన్న వేళ వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైసిపి కో ఆర్డినేటర్‌గా సజ్జలను నియమిస్తూ కీలక బాధ్యతలు అప్పగించారు. సజ్జలకు పార్టీలో కీలక పదవిని కట్టబెట్టడం వైసీపీ వర్గాలు కూడా ఊహించని పరిణామం. దీంతో సజ్జలకు కీలక పదవి ఇవ్వడంపైనే ఇప్పుడు వైసీపీ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. గతంలో సజ్జల నిర్వహించిన అత్యంత కీలకమైన ప్రధాన కార్యదర్శి పదవిలో మూడు నెలల క్రితం చెవిరెడ్డి భాస్కరరెడ్డి నియమించారు. ఇప్పుడు సజ్జలకు కో ఆర్డినేటర్ బాధ్యతలను జగన్ అప్పగించారు. పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగానే మొత్తం పార్టీ వ్యవహారాలను నడపడంలో కో ఆర్డినేటర్ బాధ్యతలు కీలకం. ఈ కీలకమైన పదవిలో సజ్జలను నియమించడంతో.. పార్టీలో సజ్జలకు ప్రాధాన్యత ఏ మాత్రం తగ్గలేదన్న టాక్ బలంగానే వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత సజ్జల టార్గెట్ చేసిన వైసీపీ నేతలు.. ఇప్పుడు ఎలా స్పందించాలో అర్థంకాని పరిస్థితిలో ఉన్నారు. మరో వైపు సజ్జల నియామక వెనక భారీ అంచనాలు ఉన్నాయన్న చర్చ వైసీపీలో చర్చ నడుస్తుంది. గత ఐదేళ్లపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో జగన్ ఆదేశాలతో నడిపించిన సజ్జలకు ప్రస్తుతం రాష్ట్ర పార్టీలో అందరితోటి మంచి పరిచయాలు ఉన్నాయి. అలాగే కార్యకర్తలను, నేతలను ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏకతాటిపై తీసుకురావడం.. కీలక పదవుల్లో కొత్తవారి నియమిస్తే కొత్త సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశముంది. పార్టీ డైరెక్షన్లో అందరూ పనిచేసేలా సమన్వయం చేసేందుకు సజ్జల రామకృష్ణారెడ్డి అయితే బెటర్ అన్న బావనలో పార్టీ అధినేత జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే కోఆర్డినేటర్ వంటి కీలకమైన బాధ్యతను సజ్జలకు అప్పగించినట్లు ఆ పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. జగన్‌కి నమ్మిన బంటుగా.. ఆయన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే సజ్జలు అయితేనే ఆ బాధ్యతకు కరెక్ట్ జగన్ భావించినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ.. ఎక్కడా సజ్జల జగన్ ఆదేశాలకు విరుద్ధంగా అడుగులు వేయలేదు. గతంలో పార్టీలో కీలకమైన బాధ్యతలను భుజాన వేసుకొని విజయసాయిరెడ్డి నడిపించారు. ప్రస్తుతం విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. భవిష్యత్తులో ప్రాంతాలవారీగా పార్టీ ఇంఛార్జ్‌ల నియామకం చేసి వారిని ఐక్యం చేసే దిశగా ఇప్పటినుంచి జగన్ అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం సజ్జల నియామకం జరిగినట్లు తెలుస్తోంది. కోఆర్డినేటర్‌గా సజ్జల అయితే పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నేతలు అందరిని ఏకతాటిపైకి తీసుకురావచ్చని ఆయన వైపు జగన్ మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. మొత్తానికి సజ్జలకు కీలక పదవి అప్పగించడంతో.. ఆయనకు పార్టీలో ప్రాధాన్యత విషయంలో గత కొన్ని మాసాలుగా పార్టీ వర్గాల్లో నెలకొన్న గందరగోళానికి వైసీపీ అధిష్టానం ఫుల్ స్టాప్ పెట్టినట్టయ్యింది. కీలక పదవిలో సజ్జలను నియమించడంతో వైసీపీలో నెం.2 ఇప్పటికీ సజ్జలే కొనసాగుతారని పార్టీ అధిష్టానం క్లారిటీ ఇచ్చేసినట్టేనని ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## శ్రీవారి భక్తులకు...
# గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** నిర్ణయం తీసుకున్నట్లు బి.ఆర్.నాయుడు స్పష్టం చేశారు.

**అన్యమత ఉద్యోగుల సేవలకు చెక్ – శ్రీవాణి ట్రస్ట్ అకౌంట్ రద్దు :** ఎప్పటి నుంచి పవిత్ర పుణ్య క్షేత్రం తిరుమలలో ఇతర అన్యమతస్థులతో మాట్లాడినట్లు చెప్పారు. టీటీడీలో పనిచేసే అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి బదిలీ చేస్తామని లేదా..వీఆర్ఎస్ ఇస్తాం అని టీటీడీ ఛైర్మన్ స్పష్టం చేశారు. శ్రీవాణి ట్రస్టు పేరు రద్దు చేస్తున్నట్లు.. శ్రీవాణి ట్రస్ట్ అకౌంట్‌ను ఆలయ ప్రధాన ఖాతాకే అనుసంధానం చేస్తామని వెల్లడించారు. మరోవైపు తిరుపతి ఫ్లైఓవర్ శ్రీనివాస సేతుకు గరుడ వారధి పేరు పునరుద్ధరణ చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతిలో ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ఇచ్చిన అనుమతి రద్దు చేస్తున్నట్లు హోటల్ కి ఇచ్చిన భూమిని వెనక్కి తీసుకుంటామని తెలిపారు. తిరుమల టూరిజం కేంద్రం కాదు.. ఆధ్యాత్మిక కేంద్రం హిందువుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో పర్యాటకానికి సంబంధించిన కార్యకలాపాలన్నీ రద్దు చేస్తున్నట్లు బీఆర్. నాయుడు వెల్లడించారు.

## పోసాని కృష్ణ మురళిపై ఏపీ సీఐడీ కేసు

**అమరావతి:** సినీనటుడు పోసాని కృష్ణమురళిపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. రాష్ట్ర తెలుగు యువత ప్రతినిధి బండారు వంశీకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. సెప్టెంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబుపై పోసాని అసత్య ప్రచారం, అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వంశీకృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు సీఎం వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉన్నాయన్నారు. వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా మాట్లాడిన పోసానిపై చర్యలు తీసుకోవాలని సీఐడీని కోరారు. దీంతో సీఐడీ అధికారులు పోసాని కృష్ణ మురళిపై కేసు నమోదు చేశారు.

## పూర్తి పారదర్శకంగా 'ఉచిత గ్యాస్ సిలిండర్' పథకం: మంత్రి నాదెండ్ల

**అమరావతి:** ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు కొనసాగాయి. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ పదేపదే ప్రశ్నలు వేశారు. ఆయనకు మంత్రి నాదెండ్ల, పయ్యావుల గట్టిగా బదులిచ్చారు. అద్భుతమైన కార్యక్రమం తీసుకొచ్చినందుకు ప్రతిపక్ష సభ్యులు తట్టుకోలేక పోతున్నారని నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని.. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ అందజేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే దాదాపు 40 లక్షల మంది బుకింగ్స్ చేసుకున్నారని.. 30లక్షల మందికి అందజేశామని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పూర్తి పారదర్శకంగా జరుగుతున్న కార్యక్రమమని చెప్పారు. మార్చి 31, 2025 వరకు మొదటి సిలిండర్ బుక్ చేసుకోవచ్చన్నారు. దీనికోసం పూర్తి నిధులు కేటాయించామని.. ఎవరికీ అనుమానాలు అవసరం లేదన్నారు.

## కనకదాస బోధనలు నేటికీ
# అనుసరణీయం

**(మొదటిపేజి తరువాయి)** వెల్లడించారు. భక్తి మార్గంలో ఆయన చేసిన బోధనలు నేటికీ అనుసరణీయమన్నారు. ప్రజలకు అర్థమయ్యే రీతిలో సరళమైన భాషలో ఆయన ఎన్నో ఏళ్ల కిందట చేసిన బోధనలు ఈనాటి సమాజానికి కూడా మార్గదర్శనం చేస్తున్నాయంటే ఆ మహనీయుడి దార్శనికతను మనం అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. గురు కనకదాస బోధనలు సమాజాన్ని సక్రమ మార్గంలో నడిపించేందుకు ఉపకరిస్తాయని తాను మనస్ఫూర్తిగా నమ్ముతున్నానన్నారు. అందుకే కనకదాస జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని సీఎం చెప్పారు.

## ఏపీలో వర్షాలు !! ఎప్పటి వరకు అంటే ??

ఉపరితల ద్రోణిగా సముద్ర మట్టానికి 1.5 కిమీ ఎత్తులో విస్తరించి ఉందని మెట్ అథారిటీ తెలిపింది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఆది, సోమవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్నిచోట్ల ఉరుములతో కూడిన వానలు పడవచ్చు. తెలంగాణాలో నవంబర్ 22 వరకు పొడి వాతావరణం ఉంటుందన ఐఎండీ తెలిపింది. హైదరాబాద్ సహా తెలంగాణలోని వివిధ జిల్లాలకు భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో 11 నుంచి 15 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఆదిలాబాద్, జగిత్యాల, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లలో ఆదివారం నుంచి నవంబర్ 20 వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండే అవకాశం ఉందని ఆ శాఖ అధికారులు తెలిపారు. పెద్దపల్లి, ములుగు, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లిలో నవంబర్ 19, 20 తేదీల్లో ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో నవంబర్ 20 వరకు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని %×వీణ% అంచనా వేసింది. ఉదయం వేళల్లో పొగమంచు ఉండొచ్చని తెలిపింది. నల్గొండ, నిజామాబాద్, నారాయణపేట, సూర్యాపేట, కుమురం భీమ్, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్–మల్కాజిగిరి, ఖమ్మం, కరీంనగర్, సంగారెడ్డిలో శనివారం నాడు తేలికపాటి వర్షం కురిసింది. ఉష్ణోగ్రతల విషయానికి వస్తే.. శనివారం నాడు పలు జిల్లాల్లో 15 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఏడు కీలక బిల్లులకు...
# ఏపీ శాసనసభ ఆమోదం

**(మొదటిపేజి తరువాయి)** పొందింది. ఎన్టీఆర్ హెల్ వర్సిటీ సవరణ బిల్లు–2024, ఆయుర్వేదిక్ హోమియోపతి మెడికల్ ప్రాక్టిషనర్స్ చట్ట సవరణ, ఏపీ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ బిల్లు–2024 బిల్లులను శాసనసభ ఆమోదించింది. వీటితోపాటు ఏపీ సహకార సంఘం సవరణ బిల్లు–2024నూ శాసనసభ ఆమోదించింది. అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు శాసనసభను మంగళవారానికి వాయిదా వేశారు.

# ప్రాణం ఖరీదు రూ. 6 లక్షలు..!

## వైద్యం వికటించి మహిళ మృతి.. వైద్య ఆరోగ్యశాఖకు బాధితుల గోడు..!!

**ఓ ప్రైవేటు ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మహిళ నిండు ప్రాణం బలైపోయింది. మృతురాలి బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ఆస్పత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేశారు. దాంతో దిగొచ్చిన ఆస్పత్రి యాజమాన్యం..**

వైద్యం వికటించి మహిళ మృతి చెందిన విషాద సంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చోటు చేసుకుంది. రాజోలు గ్యాస్ కంపెనీ రోడ్డులో శ్రీ చైత్ర హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ మహిళ నిండు ప్రాణం బలైపోయింది. మృతురాలి బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ఆస్పత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. మలికిపురం మండలం అడవిపాలెం గ్రామానికి చెందిన కందికట్ల మంగాదేవి (40) అనే మహిళ గర్భసంచిలో కణితి కారణంగా శనివారం మధ్యాహ్నం రాజోలు శ్రీ చైత్ర హాస్పిటల్ కు వచ్చి జాయిన్ అయ్యింది. ఆదివారం ఉదయం ఆమెకు ఆపరేషన్ చేయడానికి ఆపరేషన్ థియేటర్ కు తీసుకుని వెళ్లారు. ఎనస్తీసియా(మత్తు) ఇచ్చే సమయంలో ఆమెకు రెస్పిరేటరీ ఫెయిల్యూర్ అవ్వడంతో ఆపరేషన్



థియేటర్ లోనే చనిపోయిందంటూ కుటుంబ సభ్యులు ఆరోపించారు.. విషయం తెలుసుకున్న ఆమె బంధువులు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే మంగాదేవి చనిపోయిందని కుటుంబ సభ్యులు, బంధువులు, వివిధ దళిత సంఘాల నాయకులు ఆసుపత్రి గేటు వద్ద బైఠాయించారు. ఆమె మృతికి కారణమైన డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని, మృతురాలు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గతంలో కూడా ఇలాంటి సంఘటలు ఈఆసుపత్రిలో జరిగాయని అనుభవం లేని వారసత్వపు వైద్యం వలనే ఇలాంటి అనర్థాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపించారు. ఇదిలా ఉంటే, మృతురాలి కుటుంబానికి ఆరు లక్షల రూపాయల ఆర్థిక పరిహారం అందిస్తామని ఆసుపత్రి యాజమాన్యం తెలపడంతో వివాదం సద్దుమణిగింది. కానీ, ఈ హాస్పటల్ లో తరచూ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం పై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టాలని బాధితులు, స్థానికులు కోరుతున్నారు%ా

# యాదాద్రి జిల్లాలో దారుణం..

### ఆకతాయి వేధింపులకు డిగ్రీ విద్యార్థిని బలి! ఏం జరిగిందంటే..

**ఆకతాయి వేధింపులకు డిగ్రీ విద్యార్థిని బలైంది. ఫోన్ లో అసభ్యకర సందేశాలు పంపుతూ వేధింపులకు గురిచేయడంతో ఇంట్లో ఉరి పెట్టుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఈ విషాద ఘటన యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణంలోని విద్యానగర్‌లో చోటు చేసుకుంది..**

**యాదాద్రి, నవంబర్ 18:** ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా విద్యార్థులు, మహిళలపై ఆకతాయిల వేధింపులు ఆగడం లేదు. నిత్యం ఏదో ఒకచోట ఈ వేధింపులకు అమ్మాయిలు బలవుతూనే ఉన్నారు. తాజాగా యువకుడు వేధింపులు భరించలేక డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణంలోని విద్యానగర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన హాసిని అనే యువతి డిగ్రీ రెండవ చదువుతోంది. అదే



ప్రాంతానికి చెందిన నిఖిల్ అనే యువకుడు కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. వలిగొండ మండలం టేకుల సోమారానికి చెందిన అఖిల్ అనే యువకుడు భువనగిరి పట్టణంలో ఉంటూ స్థానికంగా ఓ సూపర్ మార్కెట్ పనిచేస్తున్నాడు. వస్తువుల కోసం సూపర్ మార్కెట్ కు వచ్చే హాసినితో నిఖిల్ కు పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత నిఖిల్ ప్రేమ పేరుతో నిత్యం వేధిస్తుండేవాడు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా స్నాప్ చాట్, ఇన్ స్టాగ్రామ్‌లో అసభ్యకర మెసేజ్‌లు పంపుతూ వేధిస్తున్నాడు. ఈ విషయాన్ని హాసిని ఎవరికీ చెప్పుకోకుండా తనలో తానే కుమిలిపోయింది. యువకుడి వేదింపులతో విసిగిన హాసిని తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలో ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయం చూసి హాసిని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. హాసినికి.. నిఖిల్ సోషల్ మీడియాలో పంపిన అసభ్యకరమైన మెసేజ్‌లను తండ్రి సతీష్ విడుదల చేశారు. నిఖిల్ వేధింపులు తాళలేక హాసిని ఉరేసుకున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ మేరకు హాసిని తండ్రి సతీష్ భువనగిరి టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

# ఇక్కడ అన్నీ డబుల్..

### ఓటర్లుగా రికార్డ్ లోకి ఎక్కబోతున్న ఆ గ్రామాల ప్రజలు

**రెండు రాష్ట్రాలు.. రెండేసి ఓటర్ కార్డులు. రెండేసి రేషన్ కార్డులు.. రెండు వైపుల నుంచి అందే సంక్షేమ పథకాలు. రెండేసి స్కూళ్లు.. రెండేసి పీహెచ్‌సీలు. ఆ గ్రామాల్లో అన్నీ డబుల్ బొనాంజా ఆఫర్లే.. అయినా ఆ గ్రామస్తుల జీవితాల్లో ఎన్నో వ్యాధులు.. ఆ స్పెషల్ గ్రామం గురించి తెలుసుకుందాం..**

తెలంగాణ –మహారాష్ట్ర సరిహద్దులోని గ్రామం. పల్లె చిన్నది.. కానీ ఈ పల్లె వాసుల బాధ మాత్రం పెద్దది. వన్ నేషన్ ..వన్ ఎలక్షన్ మాటేమో కానీ మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో పరందోళి సహా 12 గ్రామాల హిస్టరీ మరోసారి తెరపైకి వచ్చింది. ఎందుకంటే ఈ గట్టున ఓటు.. ఆ గట్టున ఓటు. ఎలక్షన్స్ వచ్చాయంటే 12 గ్రామాల్లో ఇక జోరుగా ప్రచారమే. ఒక్కమాటలో చెప్పాలంటే వీళ్లది ఒక ఊరు.. రెండు రాష్ట్రాల కథ. ఎన్నాళ్లుగానో వీళ్లని వీడని వ్యథ. మొన్న తెలంగాణ ఎన్నికల్లో ఓటేశారు..




ఇప్పుడు మహారాష్ట్రలో ఓటు వేయబోతున్నారు. అక్కడా ఇక్కడా రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు వుంది. కానీ ఏ రాష్ట్రం నుంచి కనీస సాయం అందడంలేదనేది మరో 12 గ్రామాల గుండెచప్పుడు. గత 40 ఏళ్లుగా 12 గ్రామాలది అంతులేని వ్యథ. ఓవైపు తెలంగాణ బోర్డులు కన్పిస్తాయి. అలాగే మహారాష్ట్ర బోర్డులు కూడా. స్కూళ్లు.. ఆఫీసులు ఇలా డబుల్ డబుల్. మరో విశేషం ఏంటంటే 12 గ్రామాల్లో ప్రతీ ఊరికి ఇద్దరు సర్పంచ్‌లు ఉంటారు. ఇక రేషన్..పెన్షన్ అన్నీ డబల్ డబుల్. స్కూళ్లు ..దవాఖానాలు కూడా అంతే. అంగట్లో అన్నీ వుండి ఏంలాభం.. సరిహద్దులో ఉండడమే తమకు శనిలా మారిందంటున్నారు జనం. రేషన్.. పెన్షన్‌తో ఏదో బతుకుతున్నాం అంటే బతుకున్నాం. కానీ రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం నుంచి కూడా తమ భవిష్యత్‌కు భరోసాలేదనేది 12 గ్రామాల ప్రజల ఆవేదన... రెండు రాష్ట్రాల్లో ఓట్లు వేస్తున్నా సరే తమ బతుకు రెంటికి చెడ్డగా రేవడిగా మారిందనేది స్థానికుల ఆవేదన. ఆందోళన. ఈ 12 గ్రామాలు 1956లో రాష్ట్రాల పునర్విభజనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చేరాయి. భౌగోళికంగా, సాంస్కృతికంగా తమకు దగ్గరగా ఉన్నాయంటూ మహారాష్ట్ర పావులు కదిపింది. 1987లో 12 గ్రామాలను చంద్రపూర్ జిల్లా జివితి తాలూకాలో చేర్చుకుంది. అలా మొదలైన వివాదం కోర్టుకు చేరింది. కేకే నాయుడు కమిషన్ సహా హైకోర్టు కూడా ఈ 12 గ్రామాలు ఉమ్మడి ఏపీ పరిధిలోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే సరిహద్దు వివాదం అంటూ మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో కేసు పెండింగ్ లోకి వెళ్లిపోయింది.

## అఘోరీ వీర విహారం.. తాళ్లతో బంధించిన పోలీసులు

**అఘోరీలు అంటే.. దేవుడి చిత్రపటాలు పట్టుకుంటారు. రుద్రాక్షలతో ప్రత్యేక పూజలు చేస్తారు. కానీ తెలుగురాష్ట్రాల్లో చక్కర్లు కొడుతున్న ఆఘోరీ రూటే వేరు. ఎక్కడికెళ్తే అక్కడ నానా రచ్చ చేస్తోంది. అక్కడ ఉండే వాళ్లతో వాగ్వాదానికి దిగుతూ మతి పోగొడుతోంది.**

తెలుగు రాష్ట్రాల్లో అఘోరీ హల్‌చల్ ఇప్పట్లో ఆగేట్లు కనిపించడంలేదు. మంగళగిరి బైపాస్ రోడ్డు మీద అఘోరి హల్‌చల్ చేసింది. తాను కార్ సర్వీసింగ్ కి వచ్చిన సందర్భంలో పోలీసులు అడ్డుకుంటున్నారని నిరసన వ్యక్తం చేస్తూ హైవేపై బైఠాయించింది. వాహనాలకు రాకపోకలకు ఇబ్బంది అవుతుందని చెప్పేందుకు వచ్చిన పోలీసుల వారితో అఘోరీ దురుసుగా వ్యవహరించింది. అక్కడ నుంచి తరలించేందుకు ప్రయత్నించగా.. పోలీసులపై దాడికి యత్నించింది. తక్షణమే



పవన్ కళ్యాణ్ తన వద్దకు రావాలని డిమాండ్ చేసింది. రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకటేశ్వరావు పై దాడి చేసింది. అఘోరీ. దీంతో తప్పనిసరి పరిస్థితిలో అఘోరీని తాళ్లతో బంధించారు పోలీసులు. అఘోరా.. ఈ పేరు విన్నా.. వాళ్లను చూసినా కొంతమందికి ఒల్లు జలదరిస్తుంది. అఘోరాల గురించి తెలిసిన వాళ్లకు మాత్రం భక్తి కలుగుతుంది. అఘోరగా మారాలనుకోవడం ఆషామాషీ వ్యవహారం కాదు. చూడ్డానికి అలా కన్పించినా ప్రతీ అఘోరా ఓ సాధకుడు. హిమాలయాల్లాంటి ప్రాంతాల్లో కఠోర తపస్సు చేస్తారు. పబ్లిక్‌గా వాళ్లు ప్రధానంగా కన్పించేది కుంభమేళాలో మాత్రమే. ఒంటి నిండా విభూది.. జడలు కట్టుకుపోయిన జుట్టు.. అయితే అఘోరాలు వేరు.. నాగ సాధువులు వేరు. మార్గాలు వేరైనా శివరాధాన, కాళిమాతా ప్రసన్నమే ఇద్దరి లక్ష్యం. వీళ్లలో మహిళలుంటే అఘోరీలంటారు. పేరులో చిన్నతేడా మాత్రమే. సాధనలో ఎవరికి వారే సాటి. అయితే ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో అఘోరీ పచార్లు హాట్ టాపిక్‌గా మారింది. చూడ్డానికి మనలాంటి వాళ్లే.. మనలోని వాళ్లే. కానీ మనలా ఒకలా ఉండరు.. భయం –భక్తి ఆ రెండింటీకి మించిన శక్తి.. నిప్పు కణికల్లాంటి ఆ కళ్లలో కదలాడుతుంటుంది. కానీ ఈ అఘోరీ మాత్రం టోటల్ డిఫరెంట్. జనంలో కలుస్తుంది.. ఖరీదైన కార్లలో తిరుగుతుంది.. గొప్పలకు పోతుంది. నేను వేరే లెవెల్ అంటూ లెక్చర్లు దంచేస్తుంది. అఘోరీ అంటే ఇలా కూడా ఉంటారా అన్న అనుమానాలు కలిగేలా నడుచుకుంటోంది. మహబూబ్‌నగర్‌లో అఘోరీ హల్‌చల్‌తో పోలీసులు అలర్టయ్యారు. హౌస్ అరెస్ట్ చేశారు. తర్వాత సెక్యూరిటీ ఇచ్చి బార్డర్ దాటించేశారు. ఏపీకి షిఫ్ట్ అయిన అఘోరీ అక్కడా సేమ్‌సీన్‌తో రచ్చ రేపింది. అనకాపల్లి నక్కపల్లి టోల్‌ప్లాజా దగ్గర నానా హంగామా చేసింది. టోల్‌గేట్ పేమెంట్ విషయంలో సిబ్బందికి శాపనార్థాలతో చెమటలు పట్టించింది. దుస్తులు లేకుండా ఆలయ సిబ్బంది శ్రీకాళహస్తి ఆలయంలోకి అనుమతించం అని చెప్పడంతో ఆత్మహత్యాయత్నం చేసింది. ఇంతకీ అఘోరీ తాపత్రయమంతా సనాతనం కోసమేనా? అదే నిజమైతే ఇంత బిల్డప్‌లు ఎందుకు? నిజానికి అఘోరాలైనా.. అఘోరీలైనా ఏళ్ల తరబడి హిమాలయాల్లో తపం ఆచరించి ఒక్క కుంభమేళా సమయంలో మాత్రమే జనం మధ్యకు వస్తారు. మరి ఈ అఘోరీ ఇప్పుడెందుకు ప్రత్యక్షం అయినట్టు? కార్లలో షికార్లు ఎందుకు చేస్తున్నట్టు? చూసేవాళ్లందరికీ ఎందుకు చికాకు తెప్పిస్తుందనేది అర్థం కాని ప్రశ్న.

## పోలంపల్లి డ్యాం ముక్త్యాల లిఫ్ట్ స్కీములను పరిశీలించి
# పరిష్కార మార్గం చూపి రైతులను ఆదుకోవాలి
### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్18 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించడం కోసం గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టువంటి ముక్త్యాల లిఫ్ట్ స్కీం ను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరు మార్చి, స్థలం మార్చి ఆర్భాటాలు చేయడం తప్పితే పనులేమీ చేయలేదని ఆ ప్రాజెక్టును త్వరితగతిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వచ్చి పరిశీలించి అంచనాలు తయారు చేయించి వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు. జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామం వద్ద 80 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారి కాలంలో పోలంపల్లి ప్రాజెక్టు నిర్మించడం జరిగిందని తదనంతరం వచ్చినటువంటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దాని రూపురేఖ లు మార్చాలని చేసిన తప్పిదం వలన అది మరుగున పడిపోయిందని గతంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దానిని కొంతవరకు మార్చడం జరిగిందని ఇప్పుడు మేము కోరేది ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు పోలంపల్లి ప్రాజెక్టు వద్దకు వచ్చి పరిశీలించి దానిని ఏ విధంగా ఎలా చేయాలనేది ఒక పరిష్కార మార్గం చూపాలని రైతులను ఆదుకోవాలని అసెంబ్లీలో రైతుల తరఫున శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వారి బాధను వినిపించడం జరిగింది.



## మంచి హృదయంతో సహాయం అందజేసిన
# మనం ట్రస్ సభ్యులు
### సానబోయిన సాయికి వైద్య నిమిత్తం 41 వేల రూపాయలు అందజేత

**ఆత్రేయపురం నవంబర్18 సూర్య న్యూస్:** రావులపాలెం మండలం రావులపాలెం సాయికి వైద్యం నిమిత్తం దాతల సాయంతో కలట్ చేసిన 41 వేల రూపాయలను టేకి రామకృష్ణ.గంగ్రోతు దుర్గాదేవి కలిసి అందజేశారు.మండలం పరిధిలోని పొడగట్లపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న మధ్యతరగతి కుటుంబానికి చెందిన సానబోయిన సాయి అనే అబ్బాయి బతుకు తెరువు కోసం కుటుంబ సభ్యులను వదిలి రెండు సంవత్సరాలు సౌదీ వెళ్లి అక్కడ హెల్పర్ పనికి కుదిరాడు ఇటీవలే దురదృష్టవశాత్తు అతని తలపై బలమైన ఇటుక పడటంతో గాయమయ్యి మెదడు నరాలు డాక్టర్లు రెండు ఆపరేషన్లు చేయాలన్నారు.సౌదీ వెళ్లిన సాయికి వైద్యం నిమిత్తం డబ్బులు లేక చాలా ఇబ్బందులుపడుతున్నారని తెలుసుకున్న ఈతకోట గ్రామానికి చెందిన పిఈటి.టేకి రామకృష్ణ మనం ట్రస్ట్ రావులపాలెం మండలం ఇంచార్జి గంగ్రోతు దుర్గాదేవి ఆధ్వర్యంలో దాతల సహాయంతో కలట్ చేసిన 41000 వేల రూపాయలనుశనివారం నాడు పొడగట్లపల్లిలోని సాయి నివాసానికి వెళ్లి అతని వైద్యం కోసం ఆ కుటుంబానికి అందజేశారు .సాయి వైద్యం కోసం హెల్ప్ చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి మనం ట్రస్ట్ సభ్యులకు మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.



# కౌమార బాలబాలికల సాధికారతకు కిషోర వికాసం
### గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి.ఎస్.కుమార్

**పాడేరు నవంబర్ 18 సూర్య న్యూస్:** కౌమార బాలబాలికల సాధికారతకు కిషోర వికాసం దోహద పడుతుది%శీ%ని గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి.ఎస్.కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కాఫీ హౌసులో నిర్వహించిన కిషోర వికాసం శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధి గా పాల్గున్నారు. మిషన్ వాత్సల్య లో అయన కిషోర వికాసం మండల స్థాయి శిక్షకు ల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమశాఖతో పాటు వైద్య ఆరోగ్య, విద్యా, సెర్ప్, పంచాయతీరాజ్ తదితర ప్రభుత్వ శాఖలతో పాటు, స్వచ్ఛంధ సంస్థలు కౌమార బాలబాలికల వికాసానికి కృషి చేయాలని కోరారు. గ్రామస్థాయిలో మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ వర్కర్లు, ఉపాధ్యాయులు కౌమార బాలికలకు ఆరోగ్యం, విద్య, రుతుక్రమం లో పరిశు భ్రత, పౌష్టికాహారం, ఉపాది కల్పన, బాల్యవివాహాల నిరోధంపై అవగాహన కల్పించాలని కోరారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉద్యోగులతోపాటు, తల్లిదండ్రులు సహకరించాలని మరియు పోలీస్ వ్యవస్థ కీలక పాత్ర పోషించాలిని కోరారు. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన శిక్షకులతో ఈరోజు జిల్లాలో సంబంధిత శాఖల అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయి అధికారులందరూ గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించి గ్రామంలో ప్రతి ఒక్క బాలికకు ఈ కార్యక్రమము




ముఖ్య ఉద్దేశం తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన 6 శాఖలకు చెందిన అధికారులు మండల, గ్రామ స్థాయిలో ఫంక్షనరీస్ అందరికీ శిక్షణ ఇస్తారని గ్రామ స్థాయిలో కౌమార బాలికలను గుర్తించి వారిని బృందాలుగా చేసి వివిధ అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలకు దూరంగా ఉండాలని అన్నారు. యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని చెప్పారు. సైబర్ నేరాలు వలన కలిగే నష్టాలను యువతకు అవగాహన కలిపించాలిని అన్నారు. డి ఐ ఒ డా. సాధన మాట్లాడుతూ ఆహారం తీసుకునే ముందు తరువాత ప్రతీ ఒక్కరు చేతులు సుబ్రపరచు కోవాలన్నారు అందుకు



ప్రతీ ఒక్కరిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ బాలిక రక్త హీనతకి గురికాకుండా బలమైన (న్యూట్రిషన్) ఆహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు ఐరన్ పోలిక్ ఆసిడ్ మాత్రలు సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. బాలికలు సక్రమంగా వినియోగించేలా చెర్యలు తెసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో దుంబ్రిగుడ ఎంపిడిఒ ప్రేమ సాగర్, హుకుంపేట ఎంపిడిఒ రామా దేవి, పాడేరు డివిజన్ సి డి పి ఒ లు మరియు సూపర్వైజర్ లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, విద్య శాఖా సిబ్బంది, ఎన్ జి ఒ లు, పంచాయితి రాజ్ సిబ్బంది మరియు సర్ప్ సిబ్బంది పాల్గున్నారు.

## లోకేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# చంద్రమౌళి జన్మదిన వేడుకలు

**కాకినాడ బ్యూరో నవంబర్ 18 సూర్య న్యూస్** రాష్ట్ర టిడిపి నాయకులు యువ నాయకుడు గుణ్ణం చంద్రమౌళి జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ,బత్తుల దుర్గాప్రసాద్, కర్రి వీరబాబు తదితరులు గజమాలను వేసి గుణ్ణం చంద్రమౌళిని పూలమాలా లంకృతులను చేసి సన్మానించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పర్చిన అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో గున్నం చంద్రమౌళి జన్మదిన వేడుకలు సందర్భంగా పేదలకు 5 కేజీల రైస్ బ్యాగులు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి పేదలకు అన్నదానం చేశారు.ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ చంద్రమౌళి యువ నేతగా పార్టీకి, పేదలకు ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. చంద్రమౌళికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో అడపా జగదీష్, మండపాక నాగబాబు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గిరి రైతులు పంటలకు గిట్టుబాటు ధరతో పాటు
# మార్కెట్ సదుపాయం కల్పించాలి
### దేశ ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి గిరిజన బిడ్డ లక్ష్మణ్

**పాడేరు నవంబర్ 18 సూర్య న్యూస్:** బీహార్ రాష్ట్రం జమూయి జిల్లా లో జరిగిన జన జాతీయ దివాస్ లో భాగంగా గిరిజన యోధుడు, భగవాన్ బిర్సా ముండా 150 జయంతి వేడుకలు పురస్కరించుకొని గిరిజన బిడ్డలతో ఏర్పాటు చేసిన సదస్సుకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం కిండంగి గ్రామ గిరిజన బిడ్డ కంబిడి లక్ష్మణ్ కు అవకాశం రావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గిరిజన ప్రాంతం నుంచి ఆ సదస్సుకు పాల్గొని నేరుగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ తో ముచ్చటిస్తూ... గిరిజనులు శ్రమిస్తూ కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అనేక ఆర్థిక ఇబ్బందులూ పడుతున్నారని, దళారి వ్యవస్థ రూపుమాపి గిరిజన సహకార సంస్థ ద్వారా గాని , నేరుగా ఓపెన్ మార్కెట్లో అమ్ముకొనే వెసులు బాటు కల్పిస్తే గిరిజనులు ఆర్ధికంగా ఎదగాగలుగుతారని , వివరించారు . దీంతో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్పందిస్తూ ఆదిశగా ఏ ఏ రాష్ట్రాల్లో గిరిజనులు వున్నారో గుర్తించి వారు పండించే పంటలకు ఎక్కడ అమ్మకాలు చేస్తే గిరిజనులు ఆర్దికంగా బలపడుతారో చూస్తామని హామీ ఇచ్చారని లక్ష్మణ్ మీడియాకు తెలిపారు. గిరిజనుల మేలు కోరిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి గిరిజనుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూన్నానాని అన్నారు.





## వాడ వాడల ఘనంగా శ్రీ భక్త కనకదాసుని
# జయంతి ఉత్సవాలు

**హొళగుంద నవంబర్ 18 సూర్య న్యూస్:** మండలం లోని పెద్దహ్యేట, బిజెపి. హళ్ళి, ముద్దటమాగి, కోగిలతోట, ఎండి.హళ్ళి, హెబ్బటం, హొళగుంద, ఎళ్ళార్తి, నెరనికి, వందవాగిలి, గజ్జహళ్లి తదితర గ్రామాలలో శ్రీ భక్త కనకదాసుని 537 వ జయంతి ఉత్సవాలను మాదాసి మాదారి కురువ సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. భక్త కనకదాసుని జయంతి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో కురువ సోదరులంతా ఐక్యంగా కలిసి తమ ఆరాధ్య దైవమైన భక్త కనకదాసుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయా గ్రామాలలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి, భక్త కనకదాసుని విగ్రహం వద్ద కురువ సోదరులంతా ఐక్యంగా కలిసి ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా మాదాసి మా దారి కురువ సంఘం ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి పెదహేట మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు మైలారి మండల కార్యదర్శి పంపన్న, శివ బసవ ,కోకిలతోట శేషప్ప తదితరులు మాట్లాడుతూ కనకదాసుని అర్చకవర్గం దాడి నుండి కృష్ణుడు రక్షించటం వెనుక ఒక ఆసక్తికరమైన భక్త కనకదాసుని కథ ఉందని కనకదాసు ఉడిపి ఆలయానికి వచ్చి, శ్రీకృష్ణుడిని ప్రార్థించడానికి ఆలయంలోకి ప్రవేశించాలని కోరుకున్నప్పుడు అతన్ని అర్చకులు వద్దని చెప్పినప్పుడు సాక్షాత్తు శ్రీకృష్ణుడే అతని కోసం గుడి వెనుక వైపున ప్రత్యక్షమై అతని ద్వారా సేవలు జరిపించుకున్నారని పురాణాల ద్వారా వెలుగులోకి వచ్చిన కథనం మేరకు అంతటి గొప్ప వ్యక్తి కనకదాసు అని అలాంటి మహాత్ములను ప్రతి ఒక్కరూ నెమరు వేసుకొని వారి జీవితాలను సార్థకం చేసుకోవాలని వారు సూచించారు. ఎల్లార్తి గ్రామంలో ఎస్కే గిరి, దర్గప్ప, తదితరుల ఆధ్వర్యంలో కనకదాసుని జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం పెద్దలు కాళికా ప్రసాద్, గోపాల్, బసవ, వంద వాకిలి శేషప్ప, కోకిలతోట గ్రామ కురువ సంఘం నాయకులు ఉచ్చన్న, నాగేంద్ర ,లింగప్ప, మల్లికార్జున,చిరు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఎండి.హళ్ళి :-** గ్రామంలో శ్రీ శ్రీ భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను మాదారి మాదాసి కురువ సంఘం కుల బాంధవులు దేశవ్యాప్తంగా ఎంతో హంగు ఆర్భాటంతో జరుపబడే భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో మాదాసి మాదారి కురువ జిల్లా కన్వీనర్ కురువ రంగస్వామి తన కుటుంబ సభ్యులతో కలిసి భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు ఇందులో ఆయన మాట్లాడుతూ భక్త కనకదాసు తత్వవేత్త, కవి, రచయిత, గొప్ప సాంఘిక సామాజికవేత్తగా అందరి మన్ననలు చురగొన్న గొప్ప తాత్వికవేత్తగా పేరొందారని, అలాంటి మహాత్మునికి ప్రస్తుత ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ భక్త కనకదాసు జయంతిని జరుపుకొని, ప్రభుత్వ సెలవు దినోత్సవం గా ప్రకటించాలని అలాగే ఉరువలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.


**నెరనికి గ్రామం:-** గ్రామంలో భక్త కనకదాసుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడంతోపాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్నాటక బళ్ళారి జిల్లా శశికళ కృష్ణమోహన్, మరియు మార్లమడికి కృష్ణమోహన్ లు పాల్గొని గ్రామంలో కనకదాస జయంతి ఉత్సవానికి కొత్త మెరుగులను తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మఠం మహేష్, మరి మల్ల, రవి, రమేష్, తదితర కురువ బాంధవులు సోదరులు పాల్గొన్నారు.

## వాడ వాడల ఘనంగా శ్రీ భక్త కనకదాసుని
# జయంతి ఉత్సవాలు

**హొళగుంద నవంబర్ 18 సూర్య న్యూస్:** మండలం లోని పెద్దహ్యేట, బిజెపి. హళ్ళి, ముద్దటమాగి, కోగిలతోట, ఎండి.హళ్ళి, హెబ్బటం, హొళగుంద, ఎళ్ళార్తి, నెరనికి, వందవాగిలి, గజ్జహళ్లి తదితర గ్రామాలలో శ్రీ భక్త కనకదాసుని 537 వ జయంతి ఉత్సవాలను మాదాసి మాదారి కురువ సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. భక్త కనకదాసుని జయంతి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో కురువ సోదరులంతా ఐక్యంగా కలిసి తమ ఆరాధ్య దైవమైన భక్త కనకదాసుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయా గ్రామాలలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి, భక్త కనకదాసుని విగ్రహం వద్ద కురువ సోదరులంతా ఐక్యంగా కలిసి ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా మాదాసి మా దారి కురువ సంఘం ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి పెదహేట మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు మైలారి మండల కార్యదర్శి పంపన్న, శివ బసవ ,కోకిలతోట శేషప్ప తదితరులు మాట్లాడుతూ కనకదాసుని అర్చకవర్గం దాడి నుండి కృష్ణుడు రక్షించటం వెనుక ఒక ఆసక్తికరమైన భక్త కనకదాసుని కథ ఉందని కనకదాసు ఉడిపి ఆలయానికి వచ్చి, శ్రీకృష్ణుడిని ప్రార్థించడానికి ఆలయంలోకి ప్రవేశించాలని కోరుకున్నప్పుడు అతన్ని అర్చకులు వద్దని చెప్పినప్పుడు సాక్షాత్తు శ్రీకృష్ణుడే అతని కోసం గుడి వెనుక వైపున ప్రత్యక్షమై అతని ద్వారా సేవలు జరిపించుకున్నారని పురాణాల ద్వారా వెలుగులోకి వచ్చిన కథనం మేరకు అంతటి గొప్ప వ్యక్తి కనకదాసు అని అలాంటి మహాత్ములను ప్రతి ఒక్కరూ నెమరు వేసుకొని వారి జీవితాలను సార్థకం చేసుకోవాలని వారు సూచించారు. ఎల్లార్తి గ్రామంలో ఎస్కే గిరి, దర్గప్ప, తదితరుల ఆధ్వర్యంలో కనకదాసుని జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం పెద్దలు కాళికా ప్రసాద్, గోపాల్, బసవ, వంద వాకిలి శేషప్ప, కోకిలతోట గ్రామ కురువ సంఘం నాయకులు ఉచ్చన్న, నాగేంద్ర ,లింగప్ప, మల్లికార్జున,చిరు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఎండి.హళ్ళి :-** గ్రామంలో శ్రీ శ్రీ భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను మాదారి మాదాసి కురువ సంఘం కుల బాంధవులు దేశవ్యాప్తంగా ఎంతో హంగు ఆర్భాటంతో జరుపబడే భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో మాదాసి మాదారి కురువ జిల్లా కన్వీనర్ కురువ రంగస్వామి తన కుటుంబ సభ్యులతో కలిసి భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు ఇందులో ఆయ న మాట్లాడుతూ భక్త కనకదాసు తత్వవేత్త, కవి, రచయిత, గొప్ప సాంఘిక సామాజిక వేత్తగా అందరి మన్ననలు చురగొన్న గొప్ప తాత్వికవేత్తగా పేరొందారని, అలాంటి మహాత్మునికి ప్రస్తుత ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ భక్త కనకదా సు జయంతిని జరుపుకొని, ప్రభుత్వ సెలవు దినోత్సవం గా ప్రకటించాలని అలాగే ఉరువలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

**నెరనికి గ్రామం:-** గ్రామంలో భక్త కనకదాసుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడంతోపాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్నాటక బళ్ళారి జిల్లా శశికళ కృష్ణమోహన్, మరియు మార్లమడికి కృష్ణమోహన్ లు పాల్గొని గ్రామంలో కనకదాసని జయంతి ఉత్సవానికి కొత్త మెరుగులను తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మఠం మహేష్, మరి మల్ల, రవి, రమేష్, తదితర కురువ బాంధవులు సోదరులు పాల్గొన్నారు.





# ప్రజలకు ప్రభుత్వానికి వారదులు పాత్రికేయుల పాత్ర కీలకం
### జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయం ప్రారంభించిన ఐ టీ డి ఎ పిఆర్ఓ రాములు ...వృద్ధులకు చీరలు పంపిణీ

**పాడేరు నవంబర్ 18సూర్య న్యూస్:** ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అల్లూరి జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయం ఐ టి డి ఏ పి ఆర్'ఓ రాములు చేతులమీదుగా లాంఛనంగా సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు వార్తలు సేకరించడమే కాకుండాసమ సమాజం మార్పుకు ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.సమాజ మార్పుకు పాత్రికేయుల పాత్ర ఎంతో అవసరం అన్నారు. పాత్రికేయుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన చెప్పారు.ప్రజా సమస్యలపై పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అన్ని మండలాల్లోపాత్రికేయలఐక్యత మరింత ప్రటిష్టంగా ఉండాలన్నారు. సమాజంపైసేవాభావంతో స్వచ్ఛందంగా పనిచేస్తున్న పాత్రికేయులపై పాత్రికేయుల హక్కులు చట్టాలు పరిరక్షణకు అందరూ కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు టి మహేష్, కె కృష్ణారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న పాత్రికేయుల హక్కులు చట్టాలపై పరిరక్షణకు మా వంతు కృషి చేస్తామన్నారు. దసబ్దాల కాలం నుండి పాత్రికేయ రంగంని నమ్మి పనిచేస్తున్న వారందరికీ అన్ని రకాల ప్రభుత్వ రాయితులు అందే అందుకు మా వంతు పనిచేస్తామన్నారు. పాత్రికేయుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు 50 శాతం రాయితీ ఇల్లు స్థలాలు ప్రమాద బీమా అమలు చేసేవిదంగా సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా వంతు కృషి చేస్తామన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతంలో ఉన్న పాత్రికేయుల సంక్షేమం కోసం మండలాల వారిగా నూతన కార్యవర్గాలు ఏర్పాటుకు అల్లూరు జిల్లా కేంద్రం పాత్రికేయులు కీలక పాత్ర వహించనున్నట్లు వారు తెలిపారు. అనంతరంవృదులకు చీరలు పంపిణి చేశారు. సంఘ సభ్యులు పి ఆర్ ఓ రాములకి సాల్వతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆకాశవాని అల్లూరి జిల్లా ప్రతినిధి పల్టసింగి సూర్యారావు,సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు,ఐ టి డి ఏ కెమెరామెన్ బహుదూర్,ఏపిటిఆర్ఏ నాయకులు దుర్గారావు, దేవుడు బాబు, జనపరెడ్డి రమణ, సునీల్, రామచంద్ర రావు,ఆనంద్, అల్లూరి విలేకర్ల సంఘం నాయకులు ప్రేమ్ కుమార్, రామకృష్ణ, డేవిడ్ రాజ్, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం నాయకులు సీనియర్ పాత్రికేయులు గందేరు పారిజాతం, హర్ష జనపరెడ్డి, కోటేశ్వరరావు రాజ్ న్యూస్ జర్నలిస్ట్ అగతంబిడి రాజారావు, మిన్న నాయక్,పాంగి లక్ష్మేశ్వర రావు,పాంగి రాంబాబు, చుంచు రాజు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 19 నవంబర్, 2024

## అర్హులైన పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు
# మంజూరు చేయాలి: సిపిఐ

**దేవనకొండ నవంబర్ 18 సూర్య న్యూస్:** ఎన్నికల ముందు ఎన్డీఏ ప్రభుత్వ హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని,ఆ హామీని వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె.మద్దిలేటిశెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎం. నరసారావు, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు రాష్ట్ర సమితిల పిలుపు మేరకు మండల పరిధిలోని ఎనిమిది సచివాలయాల ముందు జరిగిన ఆందోళనలో అర్హులైన లబ్ధిదారులతో ఇల్లు,ఇళ్ళ స్థలాల కోసం అర్జీలు ఇచ్చే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు తమ వ్యక్తిగత వినతి పత్రాలతో ఇళ్లస్థలాలు కావాలని హాజరైన వారిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ...గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలివ్వడం జరిగిందన్నారు, అయితే గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా, నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని, ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణ, భాస్కర్, బజారే కిష్టన్న రంగస్వామి నరసింహులు ఓంకార్ హరిచంద్ర నాగేశ్వరరావు శ్రీనివాసులు రాము, ధర్మరాజు శంకర్ దస్తగిరి రంగస్వామి రమేష్ వీరాంజి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీశైల దేవస్థానం ఈవోగా...
# ఎస్.చంద్రశేఖర్ ఆజాద్

**శ్రీశైలం(దేవస్థానం), నవంబర్ 18 సూర్య న్యూస్ :** శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా నియమితులైన ఎస్.ఎస్.చంద్రశేఖర ఆజాద్ సోమవారం ఉదయం పరిపాలనాభవనములో అధికార బాధ్యతలను స్వీకరించారు. ఇంఛార్జి కార్యనిర్వహణా ధికారి ఈ.చంద్రశేఖరరెడ్డి నుండి వీరు అధికార బాధ్యతలను స్వీకరించడం జరిగింది. కాగా అధికార బాధ్యతల స్వీకరణకు ముందు వారు ఆలయములో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు విభాగాధిపతులు, సిబ్బంది నూతన కార్యనిర్వహణాధికారివారికి శుభాభినందలు తెలియజేశారు.అనంతరం కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ శ్రీస్వామిఅమ్మవార్ల అనుగ్రహంతో తనకు కార్యనిర్వహణాధికారివారిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం లభించిందన్నారు. శ్రీ స్వామిఅమ్మవార్లను సేవించుకునే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. కార్యనిర్వహణాధికారిగా అటు స్వామిఅమ్మవార్లను, ఇటు భక్తులను సేవించుకునే అవకాశం తనకు లభించిందన్నారు.ముఖ్యమంత్రివర్యులు, దేవదాయశాఖామాత్యులు, స్థానిక శాసనసభ్యులు శ్రీశైలక్షేత్రాన్ని మరింతగా అభివృద్ధి చేయాలనే ప్రగాఢ సంకల్పంతో ఉన్నారన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో శ్రీశైలక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో వారు ఉన్నట్లుగా ఆయన పేర్కొన్నారు.వారి సూచనలతో మరియు ఉన్నతాధికారులు, దేవస్థానం సిబ్బంది సహకారముతో శ్రీశైలక్షేత్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ ఆగమశాస్త్రాలను అనుసరించి సంప్రదాయబద్ధంగా నిర్వహింపజేసేందుకు అర్చక స్వాములు, వేదపండితుల సహకారంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా. వారికి సౌకర్యవంతమైన దర్శనాలను కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీశైలక్షేత్ర సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరుగుతుందనిఅన్నారు.సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా గో సంరక్షణ, ధర్మప్రచారం మొదలైన కార్యక్రమాలను మరింతగా చేపట్టనున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా చెంచుగూడెములకు దేవస్థానం ధర్మప్రచార రథాన్ని పంపి, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవాలను జరిపించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రసుందరీకరణలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిబ్బంది అందరు కూడా జవాబుదారితనంతో పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ దేవస్థానం అభివృద్ధికి పాటుపడాలన్నారు.



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ
# కార్యకర్తల సమావేశం

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 18 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు బైపాస్ రోడ్డులో ఉన్న సూర్య ఫంక్షన్ హాల్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నికి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించే లాగా ఒక అరాచక పాలన కొన సాగుతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పైన అక్రమ కేసులు పెడుతూ అన గదొక్కాలని చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నాడు అయినా సరే మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి రెట్టింపు ఉత్సాహంతో మన కొరకు పనిచేస్తున్నాడు కార్యకర్తలకు అండగా ఉంటానని ఒక బలమైన సంకల్పంతో ఉన్నాడు కార్యకర్తలు భయపడవద్దు చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే నాకు భయమేస్తుంది అని చెప్పి రాష్ట ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారు అసెంబ్లీలో బడ్జెట్ సమావేశంలో జగన్మోహన్ రెడ్డి పై అసత్య రూపం చేస్తున్నాడు జగన్మోహన్ రెడ్డి బడ్జెట్ పైన రెండు గంటలు సుదీర్ఘంగా వివరణ ఇచ్చాడు ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇచ్చే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు.పవన్ కళ్యాణ్ ఎక్కడున్నాడు నేను అడుగుతున్న ఆనాడు ప్రజల కొరకు ప్రశ్నించే గొంతునవుతానని చెప్పి ఈరోజు ప్రభుత్వంలో ఉండి ప్రశ్నించలేక అబద్ధాల మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న పవన్ కళ్యాణ్ ప్రజలకు మీరు ఏం సమాధానం చెబుతారు ప్రశ్నించడానికి చేగువేరా అన్నావు ఇప్పుడేమో సామాజిక న్యాయం అంటున్నావు నీవు చెప్పిన మాటలకు చేసే పనికి పొంతన లేదు రేపు రాబోయే రోజుల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్తారని స్వామి దాస్ ఘాటుగా వ్యాఖ్యానించారు.




# ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

**గోరంట్ల నవంబర్ 18 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో కురుబల ఆరాధ్య దైవమైన శ్రీ మహా భక్త కనకదాసు 537వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కనకదాస జయంతి వేడుకల సందర్భంగా గోరంట్ల మండల కురుబ కుల సోదరులు గోరంట్ల ం హిందూపురం ప్రధాన రహదారి తాసిల్దార్ కార్యాలయానికి పోవు దారిలో ఉన్నమహా భక్తాగ్రేసరుడైన శ్రీ మహా భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి , నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మా కుల దైవం శ్రీ మహా భక్త కనకదాసు జయంతి సందర్భంగా యావత్ రాష్ట్ర కురువ సోదర సోదరీమణులందరికీ కనకదాసు జయంతి శుభాకాంక్షలు తెలుపుతున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్... కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం శుభ పరిణామమని, ఈ సందర్భంలోనే ఈ పండుగను కూడా మన ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాష్ట్ర మంత్రిసవితమ్మ మరియు యం పి బి కే పార్థసారథి ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ.... కురుబ కుల ఆరాధ్య దైవమైన శ్రీ మహా భక్త కనకదాసు మన కురుబ వంశంలో పుట్టడం మన పూర్వజన్మ సుకృతమని, అటువంటి మహా భక్తుడైన కనకదాసు పుట్టిన కురుబ వంశంలో మనం పుట్టడం కూడా మహాభాగ్యమని , కురుబలు సామాన్యంగా ఎవరికి ఏ హాని తలపెట్టరని, తనకున్న దానిలో సంతృప్తి పొందుతూ... ఉన్నదానిలోని ఇంకా ఎవరికైనా సహాయం చేసే దయాగుణం కలవారని, ఇప్పుడిప్పుడే గతం కన్నా కురుబలు ఆర్థికంగా విద్యాపరంగా రాజకీయంగా ఎదుగుతున్నారని, ఈ ఎదుగుదల కు ఎంతో సంతోషిస్తు న్నామని, ఈ ఎదుగుదలను అగ్రకులాల వారు సహించ లేక మనలో... మనకు... వైశ్యామ్యాలు సృష్టించే విధంగా ప్రయత్నిస్తున్నారని, వీటిని మనం గుర్తెరిగి నడుచుకో వాలని... ముఖ్యంగా ఇది ప్రస్తుత రాజకీయ నాయకులు గమనించాలని, లేదు ఏమైనా మన కుల అభివృద్ధికి అందరూ తోడ్పాటునిస్తూ కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రయ్య గారి పల్లి దేవానంద, సత్య నారాయణ, వెంకటేష్, మనం రిపోర్టర్ కిష్టప్ప, గాలి నారాయణ స్వామి, శ్రీనివాసులు, మల్లి కార్జున, శ్రీనివాసులు, రాఘవేంద్ర, సురేష్, బి కే పార్థ, రాంమోహన్, సురేష్, మోహన, బెల్లం నాగరాజు, తదితర కురుబ సోదరులు పాల్గొన్నారు.




## బయ్యారం రైతు సహకార సంఘ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ నవంబర్ 18 సూర్య న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన పని చేస్తుందని ,రైతుల పండించిన ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ను ప్రకటించిన విషయం ప్రస్తావిస్తూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతు లాభ పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అధికారులను కోరారు.మండలంలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎప్పటికి మరువబోమని ,రెండు లక్షల రుణమాఫీ చేశామని ,సన్న వరి ధాన్యనికి క్వింటకు 500 రూపాయలు బోనస్ అందచేస్థామని హామి ఇచ్చామని.రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని ,రైతులు అధైర్య పడవద్దని ,ఇందిరమ్మ రాజ్యంలో అందరికి ఫలాలు ఇవ్వడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్థున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధూకర్ రెడ్డి ,ఎంపిడిఓ విజయలక్ష్మి,మండల వ్యవసాయ అధికారి రాంజీ , ఇల్లందు మార్కెట్ వైస్ చైర్మన్ బీజ్జా వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ లు.తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్,నాగమణి,సీతారాంరెడ్డి, వెంకటపతి, నాగేశ్వరావు,సూరం సుధాకర్ రెడ్డి,కిషన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## చిట్టెం రెడ్డి పెద్ద రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా
# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి నవంబర్ 18 సూర్య న్యూస్** మండలంలో ని కమలపాడు రోడ్డు గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో చిట్టెం రెడ్డి పెద్ద రంగారెడ్డి మొదటి వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన భార్య లక్ష్మీదేవి కుమారుడు చిట్టెం బాల్ రెడ్డి, కోడలు నాగేశ్వరమ్మ, మనవళ్లు మహేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి కుటుంబం అగాపే ఆశ్రమంలో వారికి భోజనాలు ఏర్పాటు చేసి అందరికీ కూడా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు చిట్టెంరంగారెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి,ఆకుల రాజారెడ్డి, బసిరెడ్డి వెంకట్రామిరెడ్డి, చిట్టెం బంధుమిత్రులు పాల్గొన్నారు.ఇందు నిమిత్తమై వారు మాట్లాడుతూ ఈ విధంగా మా తండ్రి జ్ఞాపకార్థమై, అగాపే ఆశ్రమంలో ఉన్న వారికి అన్నదానం చేయడం,మాకెంతో సంతోషకరంగా ఉందన్నారు.ఎక్కడెక్కడో అన్నదానం చేసే కన్నా, ఆశ్రమంలో ఉన్న వారికి చేయడం మాకు ఆశీర్వాదకరమన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్ఆ,శ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



## జగన్మోహన్ రెడ్డి పేదలను
# నానా అవస్థలు పెట్టారు..!

**మైలవరం నియోజకవర్గంలో రూ.6కోట్లకు పైగా బిల్లుల పెండింగ్**

**బిల్లులను చెల్లించి పేదల సొంతింటి కలలను నెరవేర్చండి**

**అసెంబ్లీలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 18 సూర్య న్యూస్** పేదల పక్షపాతిని అని ప్రచారం చేసుకున్న మాజీ సీఎం జగన్మోహనరెడ్డి 2019లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలను నానా అవస్థలకు గురి చేశారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ఆయన సోమవారం పక్కాగృహాల నిర్మాణాల గురించి ప్రసంగించారు.2014-19 మధ్యకాలంలో తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన పక్కగృహాలకు సంబంధించి 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పేదలకు బిల్లులు చెల్లించకుండా పెట్టిన ఇబ్బందుల గురించి వివరించారు.శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 నుంచి 2019 వరకు 1,07,000 పక్కాగృహాలు నిర్మాణాలు పూర్తి కాగా, మరో 1,86,000 పక్కాగృహాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. సంకుచిత మనస్తత్వం కలిగిన జగన్మోహన్ రెడ్డి గారు పేదలపై కక్ష కట్టి గత ప్రభుత్వంలో మంజూరు అయిన ఇళ్లకు ఒక్క రూపాయి కూడా బిల్లులు చెల్లించలేదన్నారు. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి గారికి ఎన్నో పర్యాయాలు పెండింగ్ బిల్లులు సమస్య గురించి విన్నవించామన్నారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అప్పటి ప్రభుత్వంలో చేపట్టిన ప్రతిపనికి వ్యతిరేకంగా జగన్మోహనరెడ్డి వ్యవహరించారన్నారు. సీఎం చంద్రబాబు ఇళ్లను మంజూరు చేశారు కాబట్టే పేదలను ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టారన్నారు. అమరావతి విషయంలో కూడా ఇదే విషయం నిరూపితమైందన్నారు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లింపు చేయని కారణంగా కొంతమందికి ఒక రూపాయి మాత్రమే అకౌంట్లో జమ చేయడం వల్ల పేదల పక్కా గృహాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని వెల్లడించారు. గ్రామాల్లో ఎంతో మంది ప్రజలు తమకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.920 కోట్ల రూపాయలు, మైలవరం నియోజకవర్గంలో రూ.6 కోట్లు పైగా పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. దయచేసి బిల్లుల చెల్లింపు పూర్తి చేసి పేదల సొంత ఇంటి కలలను సాకారం చేయాలని కోరారు. పేదలకు సొంతిళ్ళు ఉండాలనే దృఢమైన సంకల్పంతో సీఎం చంద్రబాబు గారు అన్న ఎన్టీఆర్ పేరు మీద గృహ నిర్మాణ పథకాన్ని కూడా అమలు చేశారని పేర్కొన్నారు.వీటన్నింటిపై సమగ్ర సర్వే జరిపి బిల్లుల చెల్లింపుకు తగు చర్యలు తీసుకుంటామని చెప్పిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## వాడపల్లి ఏడువారాల వెంకన్నకు 50 వేలు విరాళం


**ఆత్రేయపురం నవంబర్18 సూర్య న్యూస్:** ఏడువారాల వెంకన్నకు భక్తులు విరాళం అందజేశారు.కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి ఏడువారాల వెంకన్న స్వామిగా వెలిసి కోరిన కోర్కెలు తీరుస్తూ కలియుగ దైవంగా పిలబడుతున్న శ్రీ వెంకటేశ్వరుని అన్నదాన అభివృద్ధికి భక్తులు విరాళాలు సమర్పించుకుంటున్నారు.రాజమండ్రి కి చెందిన మత్సటి శివ ,సత్యవతి దంపతులు ఇద్దరూ కలిసి సుమారు 50,000 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా ఆలయంలో అధికారులకు అందజేశారు. విరాళం దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ సిబ్బంది వర్మ వెంకటేశ్వర స్వామి చిత్రపటం సత్కరించారు.



# కొత్తపేట కేంద్రంగా ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**డి.ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కొత్తపేట ఆర్డిఓ కి వినతిపత్రం అందించిన సత్తిరాజు ఆదిత్య కిరణ్, గుబ్బల మూర్తి**

**ఆత్రేయపురం నవంబర్ 18 సూర్య న్యూస్:** కొత్తపేట రెవెన్యూ డివిజన కేంద్రం అయినా కొత్తపేటలో ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని సోమవారం కొత్తపేట ఆర్డీవో కి వినత పత్రాన్ని మూర్తి ,కిరణ్ అందజేశారు.ఈ సందర్భంగా వారు కొత్తపేట ఆర్డీవో కి విన్నవిస్తూ , గత పాలకుల అలసత్వం కారణంగా డివిజన్ ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయం చేపట్టలేదు అన్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడలో ఉన్న కేంద్రాన్ని వేరు చేసి పెద్దాపురం డివిజన్ కేంద్రంగా ఒకటి రాజమండ్రి లో రూరల్ డివిజన్ కేంద్రంగా మరొకటి నూతనంగా రెండు ఎలక్ట్రికల్ డివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అదే తరహాలో నూతనంగా ఏర్పడిన కొత్తపేట రెవిన్యూ డివిజన్ లో అమలాపురం డివిజన్ కేంద్రం నుండి వేరుచేసి కొత్తపేట ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆర్డిఓ శ్రీకర్ కు సత్తిరాజు ఆదిత్య కిరణ్, గుబ్బల మూర్తి వినతి పత్రం అందించారు.అప్పట్లో లోటును భర్తీ చేయటానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పట్టు బట్టి ఈ.ఆర్వో ఆఫీస్ బిల్లు కేంద్రాన్ని కొత్తపేటలో ఏర్పాటు చేశారు అని తెలిపారు.అదేవిధంగా కొత్తపేటలో డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ప్రజలకు విద్యుత్ సేవలు మరింత సులభతరం అవుతాయి.కొత్తపేటలో డివిజన్ కేంద్రం ఏర్పాటు ఆలస్యం జరిగినచో రామచంద్ర పురం డివిజన్లో కలిపే సూచనలు తాత్కాలికంగా ఆగినను మరల తెరమీదకు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయని,దీనివలన కొత్తపేట చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.కనుక కొత్తపేట డివిజన్ విద్యుత్ వినియోగదారుల విజ్ఞప్తి మేరకు కొత్తపేటలో ఎలక్ట్రికల్ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా సత్తిరాజు ఆదిత్య కిరణ్, గుబ్బల మూర్తి గమిడి శ్రీను,ఎస్ భీమేశ్వరరావు తదితరులు కొత్తపేట గ్రీవెన్స్ లో ఆర్డీవో శ్రీకర్ కి వినతి పత్రం అందించి కోరారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కొత్తపేట కేంద్రంగా ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయాన్ని

# ఏర్పాటు చేయాలి

**డి.ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కొత్తపేట ఆర్డిఓకి వినతిపత్రం అందించిన సత్తిరాజు ఆదిత్య కిరణ్, గుబ్బల మూర్తి**

**కొత్తపేట నవంబర్ 18 సూర్య న్యూస్** రెవెన్యూ డివిజన కేంద్రం అయినా కొత్తపేటలో ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయవలసి ఉండగా గత పాలకుల అలసత్వం



కారణంగా ఏర్పాటు కాలేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడలో ఉన్న కేంద్రాన్ని వేరు చేసి పెద్దాపురం డివిజన్ కేంద్రంగా ఒకటి రాజమండ్రి లో రూరల్ డివిజన్ కేంద్రంగా మరొకటి నూతనంగా రెండు ఎలక్ట్రికల్ డివిజన్ కేంద్రాలు ఏర్పాటు కాబడ్డాయి. అదే తరహాలో నూతనంగా ఏర్పడిన కొత్తపేట రెవిన్యూ డివిజన్ లో అమలాపురం డివిజన్ కేంద్రం నుండి వేరుచేసి కొత్తపేట ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ కొత్తపేట ఆర్డిఓ శ్రీకర్ కు సత్తిరాజు ఆదిత్య కిరణ్, గుబ్బల మూర్తి వినతి పత్రం అందించారు.ఇప్పుడు అమలాపురంలో ఉన్న డివిజన్ కార్యాలయం గతంలో కొత్తపేటలోనే ఉండేదని డివిజన్ హెడ్ క్వార్టర్ లో ఉండాలన్న సాకుతో కొత్తపేటలో ఉన్న డివిజన్ కేంద్రాన్ని అమలాపురం తరలించారని తెలియజేశారు. అప్పట్లో లోటును భర్తీ చేయటానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పట్టు బట్టి ఈ.ఆర్వో ఆఫీస్ బిల్లు కేంద్రాన్ని కొత్తపేటలో ఏర్పాటు చేశారు.ఏర్పాటుకు మునుపు ఒక విద్యుత్తు బిల్లు పెండింగ్ పడిన రాజమండ్రి వెళ్లి బిల్లు కట్టుకోవాల్సి వచ్చేది.వెళ్లి రావడానికి వినియోగదారునికి ఒకరోజు సమయం పట్టేది. దీనిని ఆసరాగా చేసుకుని అప్పట్లో దళారి వ్యవస్థ నడిచింది. పెండింగ్లో ఉన్న బిల్లులు అందరి దగ్గర వసూలు చేసి రాజమండ్రి వెళ్లి బిల్లు చెల్లించినందుకు వినియోగదారుల నుండి దళారులు చార్జి తీసుకునేవారు. ఎమ్మెల్యే బండారు చొరవ తో ఈ.ఆర్వో ఆఫీసు కొత్తపేటలో ఏర్పాటు చేయడంతో బిల్లు చెల్లించడం సులభతరం అయిందని తెలిపారు. అదేవిధంగా కొత్తపేటలో డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ప్రజలకు విద్యుత్ సేవలు మరింత సులభతరం అవుతాయి.కొత్తపేటలో డివిజన్ కేంద్రం ఏర్పాటు ఆలస్యం జరిగినచో రామచంద్ర పురం డివిజన్లో కలిపే సూచనలు తాత్కాలికంగా ఆగినను మరల తెరమీదకు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి.దీనివలన కొత్తపేట చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.కనుక కొత్తపేట డివిజన్ విద్యుత్ వినియోగదారుల విజ్ఞప్తి మేరకు కొత్తపేటలో ఎలక్ట్రికల్ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా సత్తిరాజు ఆదిత్య కిరణ్, గుబ్బల మూర్తి గమిడి శ్రీను,ఎస్ భీమేశ్వరరావు తదితరులు కొత్తపేట గ్రీవెన్స్ లో ఆర్డీవో శ్రీకర్ కి వినతి పత్రం అందించి కోరినారు.

### మొలగవల్లి గ్రామంలో ఘనంగా కనకదాసు

# జయంతి వేడుకలు

**కర్నూలు బ్యూరో నవంబర్ 18 సూర్య న్యూస్:** జిల్లాలో ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో గ్రామ మదాసి మదారి కురువలు





కలిసి భక్త కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా బీరప్ప డోల్ల వాయిద్యాలతో గొరవయ్య డమరుకనాథంతో గ్రామమంతా బండారుమయంతో ముందుకు సాగారు.ఈ సందర్భంగా సంఘం సీనియర్ నాయకులు మాట్లాడుతూ సమాజం భక్తి భావం పెంపొందించి అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. కనకదాసు చూపిన మార్గంలో అందరూ నడవలన్నారు. కురువల సంక్షేమానికి పార్టీలకతీతంగా ప్రభుత్వలు కట్టుబడి ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మొలగవల్లి గ్రామ మదాసి/మదారి కురువ సంఘం నాయకులు, లక్ష్మిరెడ్డి, కురువ రామాంజనేయులు, చిన్ని ఈరన్న, శ్రీరాములు, లక్ష్మీనారాయణ, హనుమప్ప, మాణిక్య రెడ్డి, మారెప్ప, వెంకటేశు,హరే రామ్, ఈరన్న, సంతోష్, కిషోర్, మారుతి, సూరప్ప, ప్రసాదు, కృష్ణ, లక్ష్మీకాంత, అరుణ్ మధు, మరియు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న కురువలు, సంఘం నాయకులు గ్రామస్తులు హాజరయ్యారు.

### భవిత సెంటర్ కు పేట సిఐ

# రూ.10వేలు వితరణ

**జగ్గయ్యపేట నవంబర్ 18 సూర్యన్యూస్ :** పట్టణంలోని సీతారాంపురంలో ఉన్న ప్రత్యేక అవసరాల విద్యార్థుల పాఠశాల భవిత సెంటర్ కు జగ్గ య్యపేట పోలీస్ సిఐ పి వెంకటేశ్వర్లు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.సోమవారం జగ్గయ్యపేట



నియోజక వర్గ ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీఎంపీఏ) ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా భవిత సెంటర్ కు స్పైరల్ బైండింగ్ మిషన్ ను జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు,ఎంఈఓ ఎల్ చిట్టిబాబు, ఎస్ఐ జి రాజు చేతుల మీదగా సెంటర్ ఉపాధ్యాయురాలు ఉదయలక్ష్మికి అందజేశారు.ఈ సందర్భంగా భవిత సెంటర్ లో ప్రత్యేక అవసరాలు ఉన్న దివ్యాంగులైన విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సేవలను తెలుసుకున్న సిఐ వెంకటేశ్వర్లు తన వంతుగా సెంటర్ కు వివిధ సందర్భాలలో ప్రభుత్వం ఇచ్చిన రివార్డుల మొత్తం నుంచి పదివేల రూపాయలు అందజేస్తానని, పాఠశాల అవసరాలకు వినియోగించుకోవాలని కోరారు. ఇలాంటి సెంటర్ నడుస్తుందన్న విషయం తనకు ఇప్పటివరకు తెలియదని ఎపిఎం పిఏ యూనియన్ ఆహ్వానం మేరకు వచ్చి తెలుసుకోగలిగానని చెప్పారు. భవిత సెంటర్లో ఫిజియో థెరపీ చేయించుకునేందుకు వచ్చిన దివ్యాంగులతో ఆయన ముచ్చ టించారు. తనకు ఈ తరహా సేవలు అంటే ఎంతో ఇష్టమని ఎప్పుడు ఏ అవసరం ఉన్నా తెలియ చేయవచ్చని సిఐ చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీఎంపీఏ ప్రధాన కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాష్, పీఆర్వో మెటికల శ్రీనివాసరావు, జగ్గ య్యపేట నియోజకవర్గ ఏపీఎంపీఏ అధ్య క్షుడు కాకరపర్తి వెంకట రమేష్, కార్యదర్శి గడ్డం రాంబాబు, కోశాధికారి యండ్రాతి రాకేష్, జాయింట్ సెక్రటరీ వల్లాపురపు వెంకన్నబాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నా వంశీ, సోషల్ మీడియా కన్వీనర్ కరిసే మధు,లీగల్ అడ్వైజర్ మరువాడ ఉమామహేశ్వర మనోహర్ రావు,బాణావత్ సురేష్ నాయక్, సీనియర్ పాత్రికేయులు పివిఎస్ఎల్ ప్రభాకర్, దేవరకొం డ శ్రీనివాసరావు, బేతు రంగా, తాళ్లూరి దుర్గ, జహంగీర్ భాష, చింత్రియాల గోపి, ఐ శ్రీనివాసరావు, అన్నెపాగ పవన్ కార్తీక్, తురక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఆర్ ఎస్, బయోమెట్రిక్ హాజరుతో అట్టకెక్కనున్న వైద్యసేవలు..!

**క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందికి పరా కష్టాలు..!... పిహెచ్'సి,గ్రామసచివాలయలకు వెళ్లి హాజరు వెయ్యడం సాధ్యమేనా..?**

**గ్రామ స్థాయిలోవైద్య సేవలు అందని ద్రాక్షే..?...ప్రభుత్వ నిర్ణయం సరి కాదంటున్న.. విశ్లేషకులు..?**

**ఆందోళన బాట పట్టనున్న వైద్య సిబ్బంది..!?... బయోమెట్రిక్ కష్టాల పై సూర్య న్యూస్ ప్రతినిధి ప్రత్యేక కథనం...!**

**పాడేరు నవంబర్ 18 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని వచ్చినా బయోమెట్రిక్ హాజరుతో జీతాల చెల్లింపు పారదర్శక ప్రక్రియ గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయి ఫీల్డ్ సిబ్బందికి పరాకాష్టలు తెస్తుందనడానికి నిసందేహమే లేదు....? ఎందుకంటే రాష్ట్రప్రభుత్వం, వైద్య ఆరోగ్యఅధికారులు తపిదేమే కావచ్చు అనడంలో సందేహం లేదు...మైదాన ప్రాంతానికి, గిరిజనప్రాంతానికి ఒకేరకమైనటు వంటి వెసులు బాటు ఉండదు. ఇక్కడసరైన కనీస సౌకర్యాలు లేదు. కానీ అధికారులు మాకెందుకు వారి బాధలు వారే పడతారు అనే ఆలోచన చేసినట్లు ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది. కానీ గిరిజన ప్రాంత భౌగోళిక పరిస్థితులు వేరు..గ్రామానికి గ్రామానికి సుమారు ఒక కిలో మీటర్ నుండి రెండుకిలోమీటర్ల దూరం ఉంటుంది. దానికి తోడు కొండలు, గుట్టలు, వాగులు, దాటుకుంటూ ఎక్కడో కొండ దిగువన ఉన్న గ్రామానికి వెళ్లి వైద్య సేవలు అందించాలంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి సుమారుగా రెండు గంటలు సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉంటుంది. మండల కేంద్రాల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరుకోవాలంటే, అలాగే సచివాలయలకు కూడా చేరుకోవాలంటే సుమారు 15 నుండి ఇరవై కిలోమీటర్ల దూరం ఉంటుంది. సరైన రవాణా సౌకర్యం తో పాటు రోడ్డు సౌకర్యాలు కూడా అంతంత మాత్రమే ఉంటుంది. అయినాఇటువంటి పరిస్థితుల్లో కూడా 10 గంటలకు బయోమెట్రిక్ హాజరు వేసి సబ్- సెంటర్ల కు చేరుకునిగ్రామాలకుకాలినడకతోవెళితే12గంటలకుచేరుకుంటారు. ఫీల్డ్ సిబ్బంది వెళ్లేసరికి గ్రామంలో ఎవరు ఉండని పరిస్థితి. గిరిజనులంతా వారి వారి పనులకు వెళ్లి పోయే పరిస్థితి ఉంటుంది. వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది ఆ గ్రామాలకు చేరుకున్నప్పటికీ వీరికి నిరాసే మిగిలినపరిస్థితిఏర్పడుతుంది. దింతో అ రోజు ఆ గ్రామంలో వైద్య సేవలు బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు, ఎటువంటి వైద్యం అందకుండా పోతుంది.అలాగని



రాత్రిఅక్కడే బస చేసి మరుసటిరోజు చుట్టుపక్కల ప్రాంతాలను వెళ్లి వైద్య సేవలనుఅందిదమంటే సాయంకాలం కూడా బయోమెట్రిక్' హాజరుతప్పనిసరి కావడంతో వెళ్లిన వారు తిరిగి వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షగానే మిగిలి పోతోంది. ఏదేమైనాబయోమెట్రిక్'హాజరు కేప్రాధాన్యత, జీతాలకేప్రాధాన్యత ఇచ్చి గ్రామాలకు వెళ్లకుండా క్షేత్రస్థాయి సిబ్బంది కాలాయపన చేసే ప్రమాదం కూడాలేకపోలేదు ఇప్పటికే మారుమూల గిరిజన గ్రామాల్లో కొంతలో కొంత మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో ఈ విధానం అమలు జరిగితే.. గిరిజన ప్రాంతాల్లో పూర్వం ఏవిదంగా వైద్య సేవలు అందక అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయారో ఆ పరిస్థితి రాకతప్పదు విశ్లేషకులు భావిస్తున్నారు. మిగతాశాఖలకు బయోమెట్రిక్ విధానం మంచిదే కానీ వైద్య ఆరోగ్య పిల్డ్ స్థాయి సిబ్బంది కి పారదర్శకం చేస్తూ హాజరు తప్పనిసరి అంటూ ప్రభుత్వ నిర్ణయానికి ప్రభుత్వానికి అధికారులకు విశ్లేషకులు పూర్తిగా తప్పుబడుతున్నారు. మరోపక్క ఎక్కువగా ఆన్-లైన్ వర్క్స్, అనేక యాప్లు ఇవ్వడంతో విధి నిర్వహణతో పాటు ఆన్లైన్' వర్క్స్ విదులకేపరిమితమైసతమతమవుతున్నారు. వైద్య ఆరోగ్యక్షేత్రస్థాయిసిబ్బందిఆవేదనవర్ణనాతీతంగాఉంది.అలాగే వారానికోసమావేశం,వారానికి రిపోర్టులు, మంత్లీ రిపోర్టు అంటూ వైద్యాధికారులు సమావేశాలమీద సమావేశాలు పెట్టుకుంటూ న్నప్పుడు వీటన్నింటినిఅదిగామించి బయో మెట్రిక్ హాజరు సాధ్యపడుతుందా..? అని పలువురు ఆశాఖఅధికారులు, సిబ్బంది పబ్లిక్గా గుసగుస లాడుకుంటున్నారు. పిన్- పాయింట్ ప్రోగ్రాం పూర్తిగా విఫలం కావచ్చని అంటున్నారంటే గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు రాబోయే రోజుల్లో ఎంత కష్టతరంగా ఉంటుందోఅర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వైద్య ఆరోగ్య శాఖ ఎంత కష్టంతో కూడుకున్న పనోతెలిసి కూడా ఇలా బయోమెట్రిక్ హాజరు విధానం తప్పనిసరి చేయడం సరికాదనికొంతమంది వైద్య అధికారులుకూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇదే అంశాన్ని తెర మీద తీసుకొని వస్తేవైద్యనిపుణులు,విశ్లేషకులు ,యూనియన్ నాయకులు అధికారులదృష్టిలో తీసుకొని వెళ్లగా తాత్కాలికంగా విరమించారు. మళ్లీ ఇదే అంశాన్ని ఈ ప్రభుత్వం తీసుకొని రావడంతో ఆందోళన మొదలైంది.గత ప్రభుత్వం కూడా వైద్య ఆరోగ్య శాఖ జోలికి వెళ్ళలేదు. ఈవిషయం అందరికి తెలిసిందే..! కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి ఫీల్డ్ సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు విధానములో మినహాయింపు ఇవ్వకపోతే వైద్య సేవలు పూర్తిగాగిరిజన గ్రామాల్లో విఫలమై ఎటు దారి తుస్తుందోవేచిచూద్దాం..!

### వేదవతి ప్రాజెక్టు సాధన కోసం నవంబర్ 20వ తేదీ జరుగు

# రాస్తారోకోను జయప్రదం చేయండి

**ఆలూరు నవంబర్ 18 సూర్య న్యూస్ :** పట్టణంలోని స్థానిక కామ్రేడ్ జ్యోతిబాసుభవన్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ షాకీర్ అధ్యక్షతన రాజకీయ పార్టీలు ప్రజా




సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు,పాలకులు మారిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు త్రాగు, సాగు నీరు అందించేందుకు 8 టిఎంసి లతో వేదవతి రిజర్వాయర్ నిర్మిస్తే ఈ ప్రాంతం శాశ్యశామాలం అవుతుందని సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు, పాదయాత్రలు, ధర్నాలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లితే 2018 లో వేదవతి రిజర్వాయర్ ను చేపడతామని కోడుమూరులో వర్చువల్ గా శంకుస్థాపన చేయడం జరిగింది. దాదాపుగా 19 వందల కోట్లు సరిపోతుందని బడ్జెట్ అంచనా వేయడం కూడా జరిగింది. 2019 తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం రీ టెండరింగ్ పేరుతో నిధులు కేటాయించి పనులు చేపట్టిన అర్ధంతరంగా నిధులు మళ్ళించి నిర్మాణపనులు ఆగిపోయేలా చేసింది అన్నారు. టిడిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన ఆలూరు నియోజకవర్గం వైపు కన్నెత్తి కూడా చూడలేనటువంటి పరిస్థితి అన్నారు. నీరు లేని అభివృద్ధి దేనికోసం అని వారు అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ లో వేదవతి, నగరడోనా రిజర్వాయర్ లకు నిధులు కేటాయంచక పోవడం బాధాకరమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధ కృష్ణ,సిపిఐ తాలూకా నాయకులు భూపేష్ , కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, బీఎస్పీ పార్టీ తాలూకా ఇంచార్జ్ రామలింగ, సిపిఐ న్యూ డెమోక్రసీ తాలూకా కార్యదర్శి మునిస్వామి, మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలం కావాలంటే అది కేవలం వేదవతి ప్రాజెక్టు తోనే సాధ్యమవుతుందన్నారు. గతంలో టిడిపి పార్టీ 8 టీఎంసీలతో వెదవతి ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ ఇప్పుడు బడ్జెట్లో ఒక్క పైస కూడా కేటాయించకపోవడం ఈ ప్రాంత అభివృద్ధి పట్ల టిడిపి పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుంది అన్నారు. ఇది ఇలా ఉంటే గెలిచిన వైసిపి పార్టీ ఎమ్మెల్యే అసెంబ్లీకి వెళ్లి ఆలూరు నియోజకవర్గం సమస్యలను అసెంబ్లీలో చర్చించకపోవడం నియోజవర్గ ప్రజలు చేసుకున్న దురదృష్టం అన్నారు. కావున రాజకీయ పార్టీలకు అతీతంగా,ప్రజాసంఘాలు కలసి వేదవతి ప్రాజెక్టు సాధన కోసం రిజర్వాయర్ కు నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టి నియోజకవర్గ ప్రజలను ఆదుకోవాలని నవంబర్ 20 వ తేదీన వేదవతి ప్రాజెక్ట్ సాధన కమిటీ అద్వార్యంలో చేపట్టే రాస్తారోకో లో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎంఆర్పిఎస్ తాలూకా నాయకులు కత్తి రామాంజనేయులు, ఎల్లప్ప, గోవిందు,సిపిఎం నాయకులు హనుమంతు, కేపీ నారాయణ స్వామి, క్రిష్ణ, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, ఈరన్న, నాగరాజు, విఠల్,పరమేష్,కె.నాగరాజు, కాంగ్రెస్ పార్టీ తాలూకా నాయకులు లక్ష్మన్న, రామాంజినేయులు, అమానుల్లా, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మైన తదితరులు పాల్గొన్నారు.

### వైష్ణవి డిగ్రీ కళాశాల నందు ఎస్సీ ఎస్టీ కేసులపై

# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్ 18 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు పట్టణంలోని వైష్ణవి డిగ్రీ కళాశాల నందు సిఐడి పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ కేసులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు పాల్గొన్నారు. ముందుగా వైష్ణవి డిగ్రీ కళాశాల చైర్మన్ గడిగే లింగప్ప డి.ఎస్.పి ఉపేంద్ర బాబుకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం డిఎస్పి ఉపేంద్ర బాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనం తరం ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన






అవసరమన్నారు. అవగాహన ఉంటే సమాజంలో నడవడిక ధోరణి సక్రమంగా ఉంటుందన్నారు. ఒక నేరం చేస్తే దాని పర్యవసానం ఏమిటని అర్థమవుతుందన్నారు. ఎస్సి, ఎస్టిలపై దాడి చేస్తే సదరు బాధితుడికి ఎస్సి, ఎస్టి పిఒఎ చట్టం ఏ విధంగా రక్షణ కల్పించి, న్యాయం చేస్తుంది, బాధితుడికి ఎటువంటి శిక్ష అవుతుంది, ఇటువంటి కేసుల్లో కోర్టులు, పోలీస్ అధికారులు ఏ విధంగా కేసు నమోదు చేస్తారు అంశాలను వివరించారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉంటే అది అందరికీ చేరుతుందని తెలిపారు. భారత రాజ్యాంగంలో లోబడి మనుషులంతా సమానమే అని ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని, కుల వివక్షత చూపరాదని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఎవరైనా కుల వివక్షత చూపితే కఠినమైన చట్టాలు ఉంటాయని ప్రతి ఒక్కరూ అవగాహనతో జీవించాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు పట్టణంలోని పోలీస్ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పుష్ప-2 ట్రైలర్ విడుదల


**ప్రొద్దుటూరు నవంబర్ 18 సూర్య న్యూస్** ఆల్ ఇం డియా అల్లు అర్జున్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి ఫౌండేషన్ నందు కేక్ కటింగ్,విద్యార్థులకు



అల్పాహారం పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్. నవీన్ కుమార్. చిన్న.ఈ నైతుల్లా. జాకీర్ .రవి . అజిత్.వెంకట్ .అస్సలామ్. అల్లు అర్జున్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు

# ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వాలి:సిపిఐ

**మహానంది నవంబర్ 18 సూర్య న్యూస్ :** సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు మహానంది మండలం. మహానంది. బుక్కాపురం. అబ్బీపురం గ్రామాలలో గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని. ఇంటి నిర్మాణానికి. ఇనుము ఇసుక ఇటికలు లాంటి సామాగ్రిని ఉచితంగా ఇవ్వాలని కోరుతూ సచివాలయం ఎదుట ఆందోళన నిర్వహించి ప్రజలు తెచ్చిన బుక్కాపురంలో కరపత్రాలను సచివాలయం సిబ్బంది భరత్ కుమార్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ చేతులమీదుగా సచివాలయం సిబ్బందికి ఇవ్వ డం జరిగింది. అలాగే అబ్బీపురం గ్రామం సచివాలయంలో సచివాలయం సిబ్బంది దివ్యకు సిబిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, మండల కార్యదర్శి ఆర్ సామేలు చేతుల





మీదుగా సచివాలయం సిబ్బందికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మండల కార్యదర్శి ఆర్ సామేలు. మండల సహాయ కార్యదర్శి. తుపాకుల వెంకటేశ్వర్లు. మహానంది శాఖ కార్యదర్శి. శ్రీనివాసులు. అబ్బీపురం శాఖ కార్యదర్శి. లక్ష్మయ్య. బుక్కాపురం శాఖ కార్యదర్శి. రాజేశ్వరయ్య. భాష. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య



## డెబ్బై ఏండ్ల స్వాతంత్ర్యం లో ఆదివాసులు
# ఏమైనా సాధించారా...!

**ఆదివాసి హక్కుల పోరాట తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కోటయ్య**

**మహబూబాబాద్ నవంబర్ 18 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలోని అన్నపూర్ణ రైస్ మిల్లు ఆవరణలో ఆదివాసుల హక్కుల తుడుం దెబ్బ పోరాట సమితి జిల్లా



నాయకులు జనార్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమిటీ నాయకులు గొగ్గల కోటయ్య పాల్గొని మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరములైన ఆదివాసుల హక్కులను ,పాలకులు హరిస్తూనే ఉన్నారని, వారి జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా...అని ప్రశ్నించారు. పాలకులకు ఆదివాసుల సమస్యల పట్ల చిత్త శుద్ధి లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎస్టీ జాబితా లో నాయకపోడు జాతి దుర్భర జీవితం గడుపుతూ , నివసించడానికి కూడా ఇల్లులేని స్థితిలలో వారి జీవితాన్ని గడుపుతున్నారని,వారిపై గిరిజనేతరులు వారి భూములను ఆక్రమిస్తూ బౌతిక దాడులు చేస్తూనే ఉన్నారని ,బయ్యారం మండలంలో నాయక పోడు పాండవుల గుడి స్థలంను కబ్జా చేసినా,అధికారులు ,పాలకులు పట్టించుకోలేదని , ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీ జాబితాలో ఇతర రాష్ట్ర వలస కులాలను కలిపి మా హక్కులు వారే హరించారని అన్నారు.పాలకులు వారి ఓటు బ్యాంకు కోసం ఇతర కులాలను ఉపకులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం దుర్మార్గమైన పనిగా అభివర్ణించారు. కొంతమంది ఆదివాసుల సంఘాల పేరుతో ఆదివాసులను మోసం చేస్తూ వాళ్ళ హక్కులకై పోరాడకుండా, వారి స్వప్రయోజనాల కోసం కాలం గడుపుతూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసుల హక్కులకై ,ప్రతి ఆదివాసి పోరుబాట పట్టాలని, తుడుం దెబ్బ నాయకులకు ఆదివాసి నాయకులకు,పిలుపునిచ్చారు.

# లంక భూములు నదీ కోత నుంచి రక్షించాలి

**కేంద్ర,రాష్ట్ర నిధులతో గ్రోవెన్స్ నిర్మించాలి**

**శాసనసభలో ఉప సభాపతి ద్వారా జల వనరుల మంత్రిని కోరిన ఎమ్మెల్యే సత్యానందరావు**



**ఆత్రేయపురం నవంబర్18 సూర్య న్యూస్:** వరదల సమయంలో నదీ కోతకు గురవుతున్న లంక భూముల రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేడు జరిగిన శాసన సభా సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భారీ వరదలు వచ్చినప్పుడు ధవళేశ్వరం ఆనకట్ట దిగువన కొత్తపేట నియోజకవర్గంలో వశిష్ట నది ఎడమ గట్టు,గౌతమి నది కుడి, ఎడమ గట్టు కోతకు గురై సారవంతమైన భూములు కొట్టుకుపోతున్నాయని అన్నారు.ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గంలో బడుగువానిలంక, కొమరాజులంక, వానపల్లి లంక,సత్తెమ్మ లంక, పులిదిండి, పోలవరం, గోపాలపురం గ్రామాల్లో సారవంతమైన భూములు కోతకు గురై కొబ్బరి చెట్లు కూడా కొట్టుకుపోతున్నాయి సభలో వివరించారు.శాసన సభ ఉప సభాపతి రఘురామ కృష్ణరాజు ద్వారా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి విపత్తు నిర్వహణ నిధుల ద్వారా నదీ తీరానికి గ్రోవెన్స్ నిర్మాణం చేయాలని కోరారు.గ్రోవెన్స్ నిర్మాణం చేపట్టడం వల్ల వరదల సమయంలో లంక భూములు కోతకు గురవ్వకుండా ఉండటం వల్ల అనేక మంది రైతులు భూములు కోల్పోకుండా ఉంటారని కావునా ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సత్యానందరావు పేర్కొన్నారు.

# నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

**కుక్కునూరు నవంబర్ 18 సూర్య న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలవరం ప్రాజెక్టు పనులపై ఉన్న శ్రద్ధ, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులపై



లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. మండలంలోని కుక్కునూరులో సిపిఎం 8వ మండల మహాసభ సోమవారం నిర్వహించారు. తొలుత పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు పట్ల లక్ష్మయ్య ఆవిష్కరించారు. అనంతరం భయ్యాన శ్రీను,శ్యామల లక్ష్మణరావు,పట్ల సితక్క అధ్యక్షతన సభ జరిగింది. తొలుత సీతారాం ఏచూరి, రుద్రరాజు సత్యనారాయణ రాజు (ఆర్ఎస్) చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రవి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా నిర్వాసితుల గోడు పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. సంవత్సరాలు తరబడి ప్రాజెక్టు కట్టడమేగాని నిర్వాసితుల సమస్యలు, పునరావాసం, పరిహారం గురించి చర్చే లేదని అన్నారు. సర్వేల పేరుతో కాలం గడపడమేగాని ఏఒక్క నిర్వాసితునికీ న్యాయం జరగట్లేదన్నారు. ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడల్లా కొండ గుట్టలపై తల దాచుకుని జీవనం సాగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చి, పూర్తి పునరావాసం కల్పించాలని, ఆ తర్వాతే ప్రాజెక్టు పనులు సాగించాలని అన్నారు. ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేయాలన్నారు. అనంతరం మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు,తెల్లం రామకృష్ణ, ఎం.నాగమణి, వేలేరుపాడు మండల కార్యదర్శి ధర్మాల రమేష్, నేతలు యర్నం సాయికిరణ్,మేడిపల్లి బాబు,మడవి దుర్గారావు,కోట రామలక్ష్మి, షేక్ వలిపాషా,పులదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**జగ్గయ్యపేట నవంబర్18 సూర్యన్యూస్** రాష్ట్రం లోని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని అలాగే ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్



చేసారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సి పి ఐ ) రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక సిపిఐ నాయకులు పాత మునిసిపల్ కార్యాలయం లో ఉన్న సచివాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. నగరాల్లో, పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇస్తానని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే పెరిగిన ధరలు కారణంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా అసంపూర్తి గా ఉన్న టి డ్కోఇళ్ళు, జగనన్న కాలనీలలో నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజీ, పట్టణ సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్ బాబు, సీనియర్ నాయకులు భోగ్యం నాగులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతి ఐక్యతకు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా

**కాకినాడ వన సమారాధనలో మంత్రి వాసంశెట్టి సుభాష్**

**కాకినాడ బ్యూరో నవంబర్ 18 సూర్య న్యూస్ :** అవును నిజంగా నేను అదృష్టవంతుడినే జాతీయ స్థాయి నాయకుడు, స్వర్ణాంధ్ర సృష్టికర్త సీఎం చంద్రబాబు నాయుడు, డైనమిక్ లీడర్ పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ లు పార్టీ కోసం చేస్తున్న నా కృషిని, కష్టాన్ని గుర్తించి ఎమ్మెల్యేగా మంత్రిగా అవకాశం ఇవ్వడం నా అదృష్టమేనని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం కాకినాడ మెక్లారిన్ హైస్కూల్ ఆవరణలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాధనకు మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ కోసం తాను పని చేశానని దానికి తోడు రామచంద్రపురం నియోజవర్గం ప్రజల ఆశీస్సులు ఇచ్చారని అధిష్టానం బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ మంత్రిగా తనకు అవకాశం ఇచ్చారన్నారు. తాను రాజకీయాలకు కొత్త ఏమోగానీ సేవా కార్యక్రమాలు కొత్త కాదని శెట్టిబలిజ జాతి అభివృద్ధి కోసం చాలా కాలం నుండి పోరాడుతున్నానన్నారు. మంత్రి సుభాష్ చాలా అదృష్టవంతుడు తక్కువ కాలంలోనే ఎమ్మెల్యే మంత్రి అయ్యాడంటూ కొంతమంది నేతలు సరదాగా వ్యాఖ్యానించిన క్రమంలో మంత్రి సుభాష్ పై విధంగా స్పందించారు. శెట్టిబలిజ జాతి అభివృద్ధి కోసం వారిలో నిరుపేదలైన పిల్లల చదువు కోసం తాను సహకరిస్తానన్నారు. జాతి సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి దూరంగా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా జాతి అభివృద్ధి కోసం నిలబడతానన్నారు. మిగిలిన కులాలను గౌరవిస్తూనే తమ జాతి కోసం పనిచేస్తానని యువత కూడా తమ కృషిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. నిరుపేదలైన పిల్లల చదువుకు తన పూర్తి సహకారం



ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందినప్పుడే ఏ జాతైనా మనుగడ సాధిస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. బీసీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 39 వేల కోట్లు కేటాయించారని త్వరలోనే బీసీ రక్షణ చట్టం రూపుదిద్దుకుంటుందని మంత్రి సుభాష్ వెల్లడించారు. గీత కార్మికులను ఆదుకునేందుకు 10% లిక్కర్ షాపులు బీసీలకు కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నప్పుడు తనకు అండగా నిలిచిన నాయకులకు మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యేలు పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబులు మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ పరిపుష్టి ఉంటేనే నేటి ఆధునిక యుగంలో రాణించగలమన్నారు. రాజకీయ చైతన్యం లేకుండా ఏమి సాధించలేమన్నారు. ఎవరికి కష్టం వచ్చినా ఆదుకునేందుకు జాతి ఐక్యతగా ఉండాలని కోరారు. పార్టీలకు అతీతంగా ఏకతాటిపై వన సమారాధనకు హాజరైన ప్రతి ఒక్కరూ ఇదే ఐక్యతను కొనసాగించాలన్నారు. కాకినాడ జిల్లాలో శెట్టిబలిజలకు సరైన రాజకీయ స్థానం లేకపోవడం విచారకరమన్నారు. జాతి అభివృద్ధికి కలిసి పని చేద్దాం మన ఐక్యతను చాటుకుందాం అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తమ సంపాదనలో కొంత భాగం జాతి అభివృద్ధికి కేటాయించాలని కోరారు. ఈ వన సమారాధనలో శెట్టి బలిజ సంఘ నాయకులు చొల్లంగి వేణుగోపాల్, వాసంశెట్టి రాజేశ్వరరావు, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, ఒమ్మి బాలాజీ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, గుబ్బల తులసి కుమార్, పెంకే సత్తిబాబు, పెంకె శ్రీనివాస్ బాబా, వన సమారాధన కన్వీనర్స్ గుత్తుల శ్రీనివాస్, వాసంశెట్టి ఆంజనేయులు, మేడిశెట్టి ఈశ్వరరావు, రాయుడు దుర్గ, కుడుపూడి వెంకటలక్ష్మి, దొడ్డి వీరేంద్ర, పెద్దింశెట్టి వెంకటేశ్వర్లు పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశ వనసమారాధన ఉదయం పూజ కార్యక్రమంతో మొదలై, ఆట పాటలతో అతిథుల ప్రసంగాలతో ఆద్యాంతం ఘనంగా జరిగింది అనంతరం పలు పోటీల్లో పాల్గొని విజయం సాధించిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను విజేతలకు అందించారు.

## చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల...
# పేదలకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**పేదల పట్ల గొప్ప మనస్సు చాటుకుంటున్న ఈఎంసీ ఫౌండేషన్**

**దుత్తలూరు నవంబర్ 18 సూర్య న్యూస్ :** మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు తిరుపతి జిల్లా గూడూరు మండలంలోని రెడ్డి గుంట సంఘం



,కొమ్మనేటూరు, నెర్నూరు , వెడిచర్ల , మరియు మంగళాపూర్ గ్రామాలలో చర్చి సంఘ విశ్వాసులకు, పేదలకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది . అలాగే చర్చి సంఘ కాపరులు పాస్టర్ సుధాకర్, పాస్టర్ మరియన్ కుమార్, పాస్టర్ పౌలు , పాస్టర్ ఏలియా, పాస్టర్ మహిమ కుమార్, పాస్టర్ ప్రదీప్ , పాస్టర్ రాజు, వారి ఆలోచన మేరకు,పి ఎడ్వర్డ్ మరియు సేవకుల చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన వృద్ధులుగా ఉన్న వారికి అలాగే పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

**దేవరపల్లి నవంబర్ 15సూర్య న్యూస్ :** గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు నరసాపురంలో జనసేన ఎమ్మెల్యే శ్రీ బొమ్మిడి నాయకర్ పుట్టినరోజు



సందర్భంగా ఆయనకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ఉక్కు శాఖ మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్ విషయం పై గత 3 సంవత్సరాల నుండి కార్మిక సంఘాలు ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు చేస్తున్నటువంటి ధర్నాలు గురించి వివరిస్తూ, 1960 సంవత్సరంలో ఆంధ్రుల ఆత్మాభిమానానికి ప్రతి రూపం అయినటువంటి విశాఖ ఉక్కు కర్మగారం...విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ఏర్పాడినటువంటి ఈ పరిశ్రమ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నటువంటి పరిస్తితులను వివరించి ఆ స్టీల్ ప్లాంట్ ని పరిరక్షించటానికి కేంద్ర ప్రభుత్వం పై ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు లో నేను పిల్ వేసినటువంటి సందర్భాన్ని గుర్తు చేస్తు ఒక ఆంధ్రుడిగా ఉక్కు శాఖ మంత్రిగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడినట్లు అయితే యావత్ తెలుగు జాతి మీ సేవలను గుర్తించుకుంటుంది అని ముచ్చటిస్తున్నటువంటి దృశ్యం దరిమిలా చాలా సానుకులంగా స్పందించి మేమూ అదే పనిలో ఉన్నామని తెలియజేస్తూ నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## అధ్యక్షా మెట్ట ప్రాంత వాసులకు
# ఆరోగ్య భద్రత కల్పించండి..!

**ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి..!**

**వింజమూరు ప్రభుత్వ వైద్యశాలను వంద పడకల ఆసుపత్రి చేయాలి..!**

**మెట్ట ప్రాంత వాసులకు అత్యవసర చికిత్సలు అందేలా ఆసుపత్రులను అభివృద్ధి చేయండి..!**

**శాసనసభలో మెట్ట ప్రాంత వాసుల గొంతుక వినిపించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**

**ఉదయగిరి నవంబర్ 18 సూర్య న్యూస్** మెట్ట ప్రాంత వాసుల ఆరోగ్య భద్రత కోసం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శాసనసభలో అధ్యక్ష అంటూ తమ వాణి ని



వినిపించారు. సోమవారం ప్రశ్నోత్రాల సమయంలో ఆయన మాట్లాడుతూ, మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజక వర్గంలో ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉన్నందున డయాలసిస్ పేషెంట్లు అధికంగా ఉన్నారని, ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని సభా ముఖంగా తెలియజేశారు. అదేవిధంగా వింజమూరు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినందుకు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. అత్యవసర చికిత్స కోసం ఎటు చూసిన 100 కిలోమీటర్ల పై పడి వెళ్ళవలసిన అవసరం ఉన్నందున మెట్ట ప్రాంత వాసులకు అత్యవసర చికిత్సలు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా వింజమూరు వైద్యశాలను వంద పడకలకు పెంచాలన్నారు. మెట్ట ప్రాంత వాసుల గొంతుక అసెంబ్లీలో వినిపిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి సీనియర్ సిటిజన్లు అభినందనలు తెలియజేస్తున్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి గుడిలో
# ప్రత్యేక పూజలు



**గుత్తి నవంబర్ 18 సూర్య న్యూస్** మండల పరిధిలోని కరటికొండ గ్రామంలో కొలువైన ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి మాలదారులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించినట్టు దేవాలయ ప్రధాన అర్చకుడు సూర్యనారాయణ తెలపడం జరిగింది. ప్రధానంగా స్వామికి ఆకు పూజ అభిషేక పంచామృత అభిషేకాలతో పాటు మాలదారులకు బిక్ష గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి**

**కాకినాడ బ్యూరో నవంబర్ 18 సూర్య న్యూస్ :** ప్రజల నుంచి అందుతున్న అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్,జిల్లా రెవెన్యూ అధికారి, జె వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్ వి వి సత్యనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె ఆర్ సి జి రత్నమణి, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి



అవకాశాలు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు ఆక్రమణలు తొలగింపు వంటి అంశాలకు చెందిన మొత్తం 314 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారించ బడాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలోని హౌసింగ్ లేఅవుట్లను విధిగా పర్యటించాలని ఆయన సూచించారు. హౌసింగ్ లేఔట్లలో గృహాలు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు మండల ప్రత్యేక అధికారులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రతి వారం గృహ నిర్మాణాల ప్రగతిని సమీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## దారుణ హత్యకు పాల్పడ్డ నిందితులపై
# వెంటనే చర్యలు చేపట్టండి

**రాయదుర్గం నవంబర్ 18 సూర్య న్యూస్ :** బొమ్మనహాల్ మండలంలో చంద్రగిరి గ్రామంలో ఆర్యవైశ్య కృష్ణమూర్తి దారుణ హత్యకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి.





సోమవారం రాయదుర్గం పట్టణంలోని రూరల్ సిఐ కు వినతి పత్రాన్ని అందజేశారు రాష్ట్ర జిల్లా ఆర్య వైశ్య అధ్యక్షులు యువజన సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సభ్యులు మాట్లాడుతూ. కామచెట్టి కృష్ణమూర్తి దారుణ హత్యకు పాల్పడ్డ శ్రీరాములపై సంబంధిత నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఆర్యవైశ్య లు అంటే మెత్తటి స్వాభావం కలిగిన వారిని ఎవరికి ద్రోహం చేసే వ్యక్తి కాదన్నారు. హత్యకు పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హత్యకు సేకరించిన వారిని కూడా వెలికి తీసి హత్యకు కాలుకులైన ప్రతి ఒక్కరికి శిక్ష పడేలా చెయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా న్యాయం జరిగే వరకూ పోరాటాలు చేస్తామన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ తమకు న్యాయం జరిగాలా చూస్తామని బదులుచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు సిరుగుప్ప వెంకటేశులు, ఆంధ్రప్రదేశ్ యువజన సంఘం అధ్యక్షులు దుపకుంట్ల శబరి వరప్రసాద్, ఆర్యవైశ్య జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి మనోజ్, టిడిపి సీనియర్ నాయకులు బాలసుబ్రమణ్యం, కార్యదర్శి మంజునాథ తదితర ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రీమియం తో పంటలకు భీమా సౌకర్యం

**రుద్రవరం నవంబర్ 18 సూర్య న్యూస్** వ్యవసాయ రైతులు రబీ సీజన్లో సాగుచేసిన పంటలకు ప్రీమియం రుసుముతో బీమా సౌకర్యాన్ని పొందవచ్చని మండల వ్యవసాయాధికారి నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులు సాగు చేసిన శనగ పంటకు ఎకరాకు 84 రూపాయలు, జొన్న పంటకు ఎకరాకు 59 రూపాయలు ,మినుము పంటకు ఎకరాకు 48 రూపాయలు ,వరి పంటకు 126 రూపాయలు ప్రీమియం రుసుము చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత బీమా పథకాలను పొందవచ్చు అన్నారు. ఈ పంటలకు డిసెంబర్ 15 లోగా ఆయా గ్రామాలలో ఉన్న రైతు సేవ కేంద్రాలలో ప్రీమియం ను చెల్లించాలన్నారు. వరి పంటకు డిసెంబర్ 30 లోగా ప్రీమియంను చెల్లించవచ్చున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అర్హులైన నిరుపేదలకు...
# ఇంటి స్థలాలు ఇవ్వాలి

**ఆలూరు నవంబర్ 18 సూర్య న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆలూరు 3వ సచివాలయం, మొలగవల్లి, పెద్దహొత్తూరు



సచివాలయల దగ్గర ధర్నాలు నిర్వహించారు పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణాం కోసం 5 లక్షలు రూ చొప్పున మంజూరు చెయ్యాలని, కోరుతూ ధర్నా కార్యక్రమానికి ఎస్ ఎస్ భాష. అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి రంగన్న, మాట్లాడుతూ పేద ప్రజలు ఇళ్ల స్థలాలు లేక పక్కా ఇండ్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారాని అలాంటి కష్టజీవులకు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పట్టణంలో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇచ్చి ప్రజలను ఆదుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక జగనన్న ఇచ్చిన ఒక సెంటు స్థలం బాత్రూం కట్టుకుంటేగాని చాలదని చంద్రబాబు నాయుడు వెంటనే పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా ఇళ్ల నిర్మిచాలని డిమాండ్ చేశారు అనంతరం సచివాలయం అధికారి వ్యక్తిగత అర్జీలు సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం తాలూకా అధ్యక్షులు లక్షికాంత్ రెడ్డి, చాపల గోపాల్, సిద్దేశ్వర కాలనీ శాఖ కార్యదర్శి సిద్ధిలింగ, దుర్గప్ప, జాఫర్, జాఫర్, బాబా గౌస్, రంగా, ప్రభావతి, మహేశ్వరమ్మ, మంగమ్మ, ఫాతిమా బి, పెద్దహొతూరు శాఖ కార్యదర్శి రాముడు, వన్నూరు వలి, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# కేటుగాళ్ల ఉచ్చులో పడవద్దు

**అప్రమత్తంగా ఉండాలి:ఎస్సై సతీష్ కుమార్**

**గోపాలపురం నవంబర్ 18 సూర్యే న్యూస్:** ప్రజలను సులువుగా మభ్యపెట్టి సైబర్ నేరాలకు పాల్పడే కేటుగాళ్ల ఉచ్చులో పడవద్దు, అప్రమత్తంగా ఉండాలని అని ఎస్సై కే






సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్యాల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఎస్ ఐ కే సతీష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక నేరాలకు పాల్పడే ముఠా ఖాతాదారులకు ఫోన్ చేసి మీ ఖాతాకు సంబంధించిన వివరాల విషయమై అడుగుతున్నామంటూ ఓటిపి ద్వారా తమ ఖాతాల్లోని విలువైన సొమ్మును కొల్లగొడుతున్నారని, ఇప్పటికే ఆయా బ్యాంకుల పరిధిలో ఓటిపి సివివి తదితర వివరాలు గోప్యంగా ఉంచుకోమని తెలియజేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు మరియు స్థానిక ప్రజలకు సైబర్ నేరాలు, వాటి నివారణ, మరియు సురక్షితమైన ఆన్‌లైన్ లావాదేవీలు గురించి వివరించారు. కార్యక్రమంలో, సైబర్ మోసాలు, ఫిషింగ్, కాల్-కలర్ ఐడీ స్కామ్స్, ఇతర సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ లావాదేవీలను సురక్షితంగా ఎలా నిర్వహించాలో కూడా వివరించారు. కార్యక్రమం ప్రజలలో సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవడాన్ని పెంచటానికి, అలాగే వాటి నివారణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని గోపాలపురం ఎస్ఐ సతీష్ కుమార్అవగాహన కల్పించారు.

# ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం

**డాక్టర్ నిరంజన్ కుమార్ రెడ్డి**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 18 సూర్య న్యూస్:** ఎయిడ్స్ లేని సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని యల్లమంద డాక్టర్ నిరంజన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోర్ సంస్థ ఆధ్వర్యంలో ఎర్రావారిపాలెం మండల యల్లమంద ప్రభుత్వ పాఠశాల లో వ్యాధులు పై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ ఎయిడ్స్,గనేరియా, సిఫిలిస్ హెచ్బిఎస్ ఏజి వంటి సుఖ వ్యాధుల బారిన పడవద్దని కోరారు. విచ్చలవిడి శృంగారాలుతోనే సుఖ వ్యాధులు వస్తాయన్నారు. క్షణ కాల ఆవేశానికి గురైన ఎంతోమంది యువత సుఖ వ్యాధుల బారిన పడి తమ జీవితాలను అర్ధాంతరంగా భుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆమె తన విచారాన్ని వ్యక్తం చేశారు. కోర్



సంస్థ ప్రతినిధి విజయ లక్ష్మి మాట్లాడుతూ సమాజంలో చాప కింద నీరులా వ్యాపిస్తున్న ఎయిడ్స్ వ్యాధిని అరికట్టాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేసుకోవాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి ద్వారా ప్రభుత్వం మెరుగైన మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కోర్ సంస్థ ప్రతినిధి సరస్వతి మాట్లాడుతూ కండోమ్ల ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్త రాజమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా బతుకులు రోడ్డున పడకుండా చూడండి

**తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించిన బాధితులు**

**మామిడి నవంబర్ 18 సూర్య న్యూస్** పట్టణంలో రోడ్డు విస్తరణ చేస్తే మాకు మంచిదే కానీ మా బతుకులు రోడ్డును పడకుండా చూడాలని తాసిల్దార్ కి బాధితులు వినితపత్రం



సమర్పించారు అనంతరం బాధితులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి అక్కడే జీవనం సాగించుకుంటూ ఉన్నాము మాకు ఎక్కడైనా ప్రత్యాయనం చూపించి మీరు పని మీరు చేసుకోండి మాకి మంచి చేసిన వారు అవుతారు లేదంటే మేము రోడ్డున పడి మా కుటుంబాలు ఇబ్బందులు పడటం ఖాయమన్నారు ఎందుకంటే కొన్ని సంవత్సరాల నుంచి ఇక్కడ జీవనం సాగిస్తున్న మాకు కొంచెం సమయం ఇచ్చి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు

**విద్యార్థులకు ,వక్తృత్వ, క్రీడల కబడ్డీ పోటీలు**

**నందవరం నవంబర్ 18 సూర్య న్యూస్** గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలని గ్రంథాలయ అధికారి శివరాం అన్నారు. సోమవారం శాఖా గ్రంథాలయం నందవరం లో 57వ





జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా నందవరం లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో గ్రంథాలయ అధికారి శివరాం, ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు, పరుగు పందెం, కబడ్డీ, మ్యూజికల్ చైర్స్, ఖోఖో వంటి క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.స్మార్ట్ ఫోన్ల వినియోగం విరివిగా పెరిగిపోవడంతో గ్రంథాలయ పాఠకుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా గ్రంథాలయాలే విజ్ఞాన బాండాగారాలని తెలిపారు. 6వ 7వ 8వ తరగతి 140 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.మొత్తం 35 మంది పాఠ శాల్లో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల ను నిర్వహిచారు గ్రంథాలయశాఖ అధికారి శివ రామ ప్రసాద్ గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతను గుర్చి వ్యాసరచ న పోటీలు నిర్వహించడం జరిగిందనీ తెలిపారు.

## అక్రమ కట్టడాలను తొలగించండి

**కమిషనరు కు వినతిపత్రం**

**ప్రొద్దుటూరు నవంబర్ 18 సూర్య న్యూస్** పట్టణంలోని ఆక్రమాలను అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు



సుధాకర్ మాదిగ కమిషనర్ మల్లికార్జునకు తెలిపారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ చాంబర్లో కమిషనర్ మల్లికార్జున కలిసి వారు వినతిపత్రం అందించారు. పట్టణంలోచాలా ప్రాంతాల్లో మున్సిపాలిటీకి చెందిన విలువైన స్థలాలు ఆక్రమణ అక్రమ నిర్మాణాలకు గురి అయ్యారని వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలని వారు కమిషర్ ను కోరారు.

## ఆధార్ అప్డేట్ ప్రత్యేక శిబిరం

**రుద్రవరం నవంబర్ 18 సూర్య న్యూస్** ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకొనుటకు ఈనెల 19 నుండి 22 వరకు నాలుగు రోజులు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె తెలిపిన వివరాల మేరకు 2010 నుండి 2016 వరకు ప్రభుత్వము జారీ చేసిన ఆధార్ కార్డులకు ఎలాంటి ఆధారాలు లేకుండా జారీ చేయడం జరిగిందన్నారు. అలాంటి ఆధార్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరు వాటిని మార్చుకునేందుకు ప్రభుత్వ రుసుముగా 50 రూపాయలు చెల్లించి అప్డేట్ చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డులలో పేరు, ఇంటిపేరు, ఇతరత్రా చేర్పు మార్పులకు వీలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకొనకపోతే అలాంటి కార్డులను రద్దు చేయడమే కాక ప్రభుత్వం తరపున అందించే పథకాలను రద్దు చేస్తూ బ్యాంకు సేవలను రద్దు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటర్ కార్డు కానీ, బ్యాంకు పుస్తకాలను ఆధార్ క్యాంపు ల వద్దకు తీసుకువస్తే మార్పులు చేర్పులు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు.

## రోడ్డు విస్తరణ అడ్డుకుంటున్న స్వార్ధపరులు..?

**రోడ్డు విస్తరణ జరిగితే పట్టణానికి మంచిది..?**

**రోడ్డు విస్తరణ చేస్తారా ఆపేస్తారా..?**

**పామిడి నవంబర్ 18 సూర్య న్యూస్ :** పట్టణంలో ఎన్నికల సమయంలో పామిడి ప్రజలు కొంతమంది మాకు రోడ్డు విస్తరణ లేనందున ఇబ్బందులు ఉన్నాయి మీరు గెలిచిన తర్వాత ఖచ్చితంగా రోడ్డు విస్తరణ చేయాలని ఆరోజు చెప్పారు అందులో భాగంగానే గుమ్మలూరు



జయరాం ఎమ్మెల్యే మరియు మండల ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు రోడ్డు విస్తరణ చేస్తుంటే కొంతమంది స్వార్థపరులు మాత్రం మాకు ఇబ్బందులు ఉన్నాయి మీరు రోడ్డు విస్తరణ ఆపేయాలని లేనిపోని ఆరోపణలు చేస్తూ అధికారులపై ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ మాట్లాడుతున్నారని పామిడి పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు ఎందుకంటే ఎక్కడ చూసినా రోడ్డు విస్తరణ జరుగుతుంటే ఇక్కడ మాత్రం కొంతమంది మాత్రం మాకు అన్యాయం జరుగుతుందని చెప్పడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని పామిడి పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు గుమ్మనూరు ఎమ్మెల్యే గెలిచిన తర్వాత రోడ్డు విస్తరణ చేస్తుంటే చాలా మంచి పని చేసే వారిని చాలామంది హర్షణ వ్యక్తం చేస్తున్నారు గత పది రోజుల నుంచి కొంతమంది స్వార్థపరులు అధికారులు అధికారులకే చిచ్చు పెడుతూ మాకేం తెలియదు మాకేం తెలియదు అంటున్నారు ఏది ఏమైనా ఇప్పటికైనా రోడ్డు విస్తరణ చేస్తారా చూస్తారా అనే విధంగా పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు ఇప్పటికైనా అందరికీ సమ్యాయం చేసి రోడ్డు విస్తరణ చేస్తే బాగుంటుందని పామిడి ప్రజలు కోరుతున్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**పామిడి నవంబర్ 18 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మూల విరాట్కే వేకువ జామున నాలుగు గంటల నుండి పల అభిషేకాలు అర్చనలు చేశారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు భక్తాదులు మాట్లాడుతూ సోమవారం కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తాతులు దర్శించుకుంటారు ఎందుకంటే ఇక్కడ ఉన్నటువంటి ఆలయంలో ప్రతి సోమవారం స్వామివారిని దర్శించుకుంటే వారి కుటుంబాలు సుఖసంతోషంగా ఉంటాయని తెలియజేశారు.



# దయా స్వరూపిణి కనకదుర్గ

**ప్రముఖ ప్రవచన కర్త, పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు**

**విజయవాడ నవంబర్ 18 సూర్య న్యూస్ :** సృష్టిలో జగన్మాతను మించిన శక్తి రూపం మరొకటి లేదని, ఆ తల్లిని మించిన దయా స్వరూపిణి మరొకరు లేరని ప్రముఖ ప్రవచన కర్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికిపాటి నరసింహారావు అన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి, ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ సంయుక్త నిర్వహణలో కొత్తపేటలోని కేబిఎన్ కళాశాలలో జరుగుతున్న శ్రీ కనకదుర్గానందలహరి ప్రవచన కార్యక్రమాలు ఆదివారం సుసంపన్నంగా ముగిశాయి. గరికిపాటి మాట్లాడుతూ సృష్టిలో సమస్త ప్రాణులను జగన్మాత తల్లిరూపంలో కాపాడుతోందని, పరమ భాగవతాదులకు ఇబ్బందులు కలిగినప్పుడు ఆమె అనేక రూపాల్లో వచ్చి రక్షించిందన్నారు. మంత్ర శక్తి పూర్తిగా వైజ్ఞానిక మైనదని చెబుతూ, మంత్ర తంత్ర యంత్రాలలో ఉన్న రహస్యాలను వివరించారు. విశాలాక్షి, కామాక్షి, కనకదుర్గ ఇలా ఎన్ని పేర్లతో అవతారాలు దాల్చినా



అవన్నీ లోక రక్షణ కోసమే అంటూ అనేక ఉదాహరణలతో వివరించారు. పురుషుడు ఎంత గొప్పవాడైనా భార్య లేనిదే పుణ్యం సంపాదించుకోలేడని, దాంపత్య జీవితంలో భార్యాభర్తలు శరీరాలు వేరే కానీ మనసులు ఒక్కటై ఉంటాయని చెప్పారు. తల్లి బిడ్డ నుంచి ఏమీ ఆశించకుండా ఎలా ప్రేమను పంచుతుందో శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు కూడా భక్తులైన తన పిల్లలను ప్రేమిస్తుందని, అమ్మవారు మాతృమూర్తికి సమానమని చెప్పారు. జగన్మాతను ఆరాధించిన ఆదిశంకరాచార్యులు, భక్తపోతన, కాళిదాసు వంటి వారు రాసిన పద్యాలను వాటి అర్థాలను వివరించారు. ఇంద్రకీలాద్రి ఈవో కే ఎస్ రామారావు, కేబీఎన్ కాలేజీ సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాస్, హిందూ హై స్కూల్స్ కమిటీ ప్రెసిడెంట్ టి.శేషయ్య, గోళ్ళ బాబా విజయ్ కుమార్ గరికిపాటిని ఘనంగా సత్కరించారు.

# నెహ్రూ బొమ్మ సెంటర్...
# ట్రాఫిక్ కష్టాలకు త్వరలో స్వస్తి

**అతి త్వరలో సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్న కార్పొరేటర్లు**

**విజయవాడ నవంబర్ 18 సూర్య న్యూస్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని అతి ముఖ్యమైన కూడలి అయినటువంటి నెహ్రూ బొమ్మ సెంటర్ లో గణపతి రావు రోడ్డు



నుండి తమ్మిన పోతరాజు రోడ్లోకి వెళ్ళు బస్సులు టర్నింగ్ తిరిగే దగ్గర ఇబ్బందిగా ఉండటంతో 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ నెహ్రుబొమ్మా సెంటర్ లోని డివైడర్ ను కొంత భాగం తొలగించి హైమాక్స్ లైట్ స్థంభమును పక్కకి జరిపించే విధంగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను పిలిపించి వారితో ఇక్కడ ట్రాఫిక్ పరిస్థితులు వివరించి స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినులకు జుత్తు కత్తిరించడంపై...
# నివేదిక కోరిన ఏపి ఎస్సిపిసిఆర్

**పాడేరు నవంబర్ 18 సూర్య న్యూస్:** జిల్లాలోని జి.మాడుగుల కేజిబివి పాఠశాల పాఠశాల ప్రిన్సిపల్ ఇటీవల విద్యార్థినులకు జుత్తు కత్తిరించడం వ్యవహారం వివిధ పత్రికల్లో వార్తలు ప్రచురితం కావడంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్ అయింది,దీనికి సంభందిత వివరాలు నివేదికను త్వరిత గతిన తమ కమిషన్ కు అందించాలని సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్టు కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు గొండు సీతారాం తెలిపారు. ఈ సందర్భంగా వీరిరువురూ మాట్లాడుతూ విద్యార్థినులపై ఇటువంటి క్రమ శిక్షణా చర్యలు పేరిట మానసిక వేధింపులు తగవని అన్నారు,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్,జిల్లా అధికార అధికార యంత్రాంగం సమర్పించే నివేదిక ఆధారంగా సంభందిత వ్యక్తులపై క్రమ శిక్షణా చర్యలుతో పాటు వివిధ క్రిమినల్ చర్యలకు సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు.

# బాల్య వివాహాలపై అవగాహన



**కొడవలూరు నవంబర్ 18 సూర్య న్యూస్** మండలంలోని గువ్వగుంట గ్రామంలో సోమవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం వైద్యులు నిర్వహించారు. బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలను స్థానిక ప్రజలకు వివరించారు. తక్కువ వయసులోనే అమ్మాయిలకు పెళ్లి చేయకూడదని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, సూపర్వైజర్ నాగభూషణం, ఆశ వర్కర్ లతా ,అంగన్వాడి సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.


## కన్నుల పండుగగా భక్త కనకదాసు రథోత్సవం



**మంత్రాలయం నవంబర్ 18 సూర్య న్యూస్** మండలం సుంకేశ్వరి గ్రామం లో అంగరంగ వైభవంగా భక్త కనక దాసు జయంతి సందర్భంగా రథోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రాలయం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రామకృష్ణ రెడ్డి పాల్గొని ముందుగా భక్త కనకదాసు జయంతి సందర్భంగా కనకదాసు విగ్రహానికి పూలమాల వేసారు. అనంతరం రామకృష్ణ రెడ్డి రథోత్సవంలో వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చలపతి,బీరప్ప, నరసింహులు,లక్ష్మి రెడ్డి, లక్ష్మన్న, మాలపల్లి లక్ష్మన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## బోడబండలో ఘనంగా రామలింగేశ్వర స్వామి
# నూతన విగ్రహ ప్రతిష్ట

**తుగ్గలి నవంబర్ 18 సూర్య న్యూస్** మండలం పరిధిలోని బోడబండలో శ్రీ శ్రీ శ్రీ బోడబండ రామలింగేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలు మంగళవారం



ఆలయ ధర్మకర్త కనికిరెడ్డి సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ కనికిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ప్రతిష్ట సందర్భంగా మూడు రోజులు పాటు విశేషంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహకులు కృష్ణయ్య ఆచారి తెలిపారు. భక్తులకు మూడు రోజులు పాటు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, కేడీసీసీ మాజీ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి,మాజీ ఎంపీపీ నాగరతమ్మ,సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సురేంద్ర నాథ్ రెడ్డి,ఎర్రగుడి రామచంద్ర రెడ్డి,తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ యాదవ్,టీఎండీ హుస్సేన్,రాతన మోహన్ రెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి, నారాయణ నాయక్,చంద్ర శేఖర్ రెడ్డి,చాంద్ బాష,జడ్పీటీసీ పులికొండ,ఎంపీపీ నాగప్ప,ఉప సర్పంచ్ రామాంజనేయులు,రాము నాయక్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు పదో వార్డు కోసం పనిచేస్తా...

**ఇంటింటి తిరుగుతూ సభ్యత్వ నమోదు ....నాకు రాజకీయ భిక్ష పదో వార్డుతోనే..మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా..!**

**పామిడి నవంబర్ 18 సూర్య న్యూస్** నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు గుంతకల్లు నియోజవర్గం పామిడి పట్టణం పదో వార్డులో తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు ఆదరణ ఒకేలా ఉందని తెలియజేశారు ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం పా మిడి మండల ఇంచార్జ్ యువ నాయకుడు ఈశ్వర్ ఆదేశాల మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా ఆధ్వర్యంలో సోమవారం 10వ వార్డు నందు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు కాలనీవాసులు తెలుగుదేశం పార్టీ నాయకులకు అపూర్వ స్వాగతం పలికి మాకు సభ్యత్వ నమోదు చేయించాలని మహిళలు వృద్ధులు యువకులు, పెద్ద ఎత్తున వారే తరలివచ్చారు ఎందుకంటే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు ఎప్పటికీ వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నియోజకవర్గంలో ఎప్పటికీ మెజార్టీ ఉండే కాలనీ పదో వార్డు మాత్రమేనని కాలనీవాసులు తెలియజేశారు అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా మాట్లాడుతూ నేను ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగిన పక్క జిల్లాల్లో నుంచి పామిడికి బ్రతుకుతెరువు కోసం వచ్చినప్పుడు పదో వార్డులో వార్డు మెంబర్గా గెలిచాను ఎప్పటికీ నాకు పదో వార్డ్ అంటే ప్రాణం ఉన్నంతవరకు ఈ కాలనీ కోసం దేనికైనా పని చేస్తానన్నారు పామిడి పట్టణంలో ఇంత మంది ఉన్నా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ రోజుల్లో మీరు కచ్చితంగా ఈ వార్డు కౌన్సిలర్ గా నిలబడాలన్నారు అనంతరం అప్పుడు నేను ఏమి దిక్కుతోచల పరిస్థితిలో ఉన్న నాకు అండగా ఉంటూ మహిళలు వృద్ధులు యువకులు వెన్నంటూ నా గెలుపు కృషి చేశారు. అందుకోసమే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కనీవిని ఎరుగని రీతిలో గుంతకల్లు నియోజకవర్గం లో గుర్తుండేలా పనిచేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ కన్వీనర్ బి మోహన్ కృష్ణ ,సుంకప్ప, నల్లబోతుల శ్రీనివాసులు ,హమాలి గోపాల్ ,శివ అభిరాం, గాదలింగేశ్వర ,మహిళలు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవినీతికి క్షేత్రంలో గేట్లెత్తారు..!

**నంద్యాల నవంబర్ 18సూర్య న్యూస్ :** మహానంది క్షేత్రంలో అధికారులు అవినీతికి గేట్లెత్తారని పలు సంఘాల నాయకులు. భక్తులు రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు .



ఈ మధ్య కాలంలో అధికారులు వింత ధోరణి అవలంబిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. కార్తీక మాసంలో భక్తుల రద్దీ దృష్ట్యా లఘు దర్శన టికెట్ల విషయంలో బారి అవినీతికి అధికారులు తెర లేపారని పలు టీవీ చానెల్ లో పేపర్లలో మారుమోగుతున్నాయి. పలు సంఘాల నాయకులు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఇదేవిధంగా కూరగాయల లోను అవినీతి కి తెరలేపాలని చూస్తునట్లు తెలుస్తోంది. నిత్యం అన్నదాన కార్యక్రమంలో కూరగాయల వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్ ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడమే దీనికి నిదర్శనం. కూరగాయల బిల్లులు ఇష్టం వచ్చినట్లు వేసుకోవచ్చుఅనే కోణంలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. నిత్యం దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి సరిపడు కూరగాయలు వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్ ను దూరంగా పెట్టాలని ఆలోచనతోనే దాతను కించపరిచే వ్యాఖ్యలు చేశారని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. . వితరణ లేకుంటే కూరగాయల బిల్లులు ఇష్టం వచ్చినట్లు వేసుకోవచ్చు. దీని కోసమే మార్కెట్ ప్రసాద్ ను దూరం పెట్టలనే ఆలోచన తో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది . మార్కెట్ ప్రసాద్ మహానంది క్షేత్రానికి కొన్నేళ్లుగా ఆర్థికంగా తన సహాయ సహకారాలు అందిస్తున్న దాతను నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని భక్తులు ప్రశ్నిస్తున్నారు. లక్ష దీపోత్సవం కార్యక్రమంలో మార్కెట్ ప్రసాద్ ను చిన్న చూపు చూడడం తో మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది. మార్కెట్ ప్రసాద్ తన సహకారానికి విరామం ప్రకటిస్తారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దాతను ఒప్పించి విరామం ప్రకటించకుండా చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు .

## చదువు తో పాటు క్రీడలు అవసరం

**కొడవలూరు నవంబర్ 18 సూర్య న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలు కూడా అవసరమని క్రీడలు ఆరోగ్యానికి మంచిదని కొడవలూరు ఎంఈఓ



వసంతకుమారి చెప్పారు. ఆమె సోమవారం నాడు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ పోటీలలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ,లైబ్రేరియన్ కె రాజేశ్వరి పాల్గొన్నారు.

## తాళ్ళూరి కుటుంబ సభ్యులను
# పరామర్శించిన ఆదాల

**దగదర్తి నవంబర్18 సూర్య న్యూస్ :** మాజీ ఏపీ స్టేట్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాళ్ళూరి రామణయ్య నాయుడు ఇటీవల కాలంచేశారు. ఈ నేపథ్యంలో సోమవారం దగదర్తి గ్రామంలో అయన చిత్రపటానికి పూలమాలవేసి నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి నివాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులు దగదర్తి మండలం ఎంపీపీ తాళ్ళురి ప్రసాద్ నాయుడు, రవి ప్రసాద్ నాయుడు తదితరులను పరామర్శించారు. తాళ్లూరి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిలో విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి , నెల్లూరు జిల్లా మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ వీరి చలపతి, మల్లు సుధాకర్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాసులు, శ్రీకాంత్ రెడ్డి, నరసింహరావు, బెల్లంకొండ వెంకయ్య, అల్లాభక్షు, నాని తదితరులు పాల్గొన్నారు.





## పట్టాభి రామ్ వైసిపి దుర్మార్గాలను
# ధీటుగా ఎదుర్కొన్నాడు

**పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**

**విజయవాడ నవంబర్ 18 సూర్య న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ను విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి ) కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ తో కలిసి అభినందనలు తెలిపారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం లో సోమవారం నిర్వహించిన పట్టాభిరామ్ అభినందన సభలో సుజనా చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజా ప్రతినిధులకు వాక్ స్వాతంత్ర్యం లేకుండా చేశారన్నారు. వైసిపి అరాచకాలను ఎండగడుతూ వారి దుర్మార్గాలను ధీటుగా ఎదుర్కొన్న వ్యక్తి పట్టాభి అని కొనియాడారు. అక్రమ కేసులు బనాయించి అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన కూడా పట్టాభి ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అభివృద్ధికి పట్టాభి కృషి చేయాలని మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని సుజనా చౌదరి ఆకాంక్షించారు.





# సూర్య వెలుగు దినపత్రిక కు విశేష స్పందన

**ఆ. పా.ర్ కు ఆధార్ కేంద్రాలు ఏర్పాట్లు ...! ...మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు తప్పనిసరి**

**ప్రతి విద్యార్థి ఆధార్ తప్పుఒప్పులు సరిచేసుకోండి -ఎంపీడీఓ గిడ్డయ్య ..మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు తప్పనిసరి**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 18 సూర్యన్యూస్:** సూర్య వెలుగు దినపత్రిక న్యూస్ లో వచ్చిన అపార్ కు అన్ని అడ్డంకులే అనే





## ఆ. పా.ర్ కు అన్ని అడ్డంకులే...!

**మండలంలో కొరవడిన ఆధార్ కేంద్రాలు..ఆందోళనలో విద్యార్థులు... సమస్యను పరిష్కరించాలంటూ విద్యార్థులు డిమాండ్**

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 25 సూర్య న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్ ను ఒక్క కార్డుతో తెలియజేయాలన్న లక్ష్యంతో,ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న,ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అ.పా.ర్)కు చిన్నగొట్టిగల్లు మండలం లో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో విద్యార్థుల సమస్యలు అన్నింటికీ అడ్డంకులుగా మారాయి.ఆధార్ కార్డు తప్పులను సవరించుకోవడానికి చిన్నగొట్టిగల్లు మండలంలోనే ఆధార్ సెంటర్లు లేకపోవడం సమస్య మరింత జటిలంగా మారింది.కార్డులో ఉన్న తప్పులను సవరించుకోవడానికి విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సివస్తోంది.ఒక్కమాటలో చెప్పాలంటే ఆధార్ కార్డు సవరణల కోసం విద్యార్థులు పడుతున్న పాట్లు వర్ణనాతీతము.ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి ఆధార్ ఒక గుర్తింపు కార్డుగా మారిపోయింది. అలాగే విద్యార్థులకు కూడా ఓ గుర్తింపు నిచ్చే అపార్ కార్డ్ రాబోతున్నది . ఇది ఇప్పుడు దేశంలోని ప్రతి విద్యార్థికి అవసరం . భవిష్యత్తులో వివిధ పాఠశాలల్లో అడ్మిషన్ నుంచి ఉద్యోగాల భర్తీ వరకు విద్యార్థులకు ఈ కార్డు ఎంతో ఉపయోగపడనుంది. జాతీయ విద్యా విధానం లో 'ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ'. ఈ కార్డ్ 12 అంకెలతో ఉంటుంది. ప్రతి విద్యార్థికి సంబంధించిన పూర్తి సమాచారం డిజిటల్ రూపంలో 'అపార్ కార్డ్'లో సేవ్ చేయబడుతుంది. ఈ కార్డులో విద్యార్థి విద్యకు సంబంధించిన పూర్తి ప్రొఫైల్‌గా ఉంటుంది. విద్యార్థి అన్ని విద్యా, క్రీడలు, స్కాలర్‌షిప్ సమాచారం ఈ కార్డ్‌లో సేవ్ చేసి ఉంటాయి. విద్యార్థి ఎంత వరకు విద్యను పూర్తి చేశాడు. అతనికి ఎలాంటి అవార్డులు, సర్టిఫికెట్లు వచ్చాయి? ఇది వారి విద్యా నాణ్యత, క్రీడా నైపుణ్యాల గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. విద్యార్థి పాఠశాల మారినప్పటికీ ఈ రికార్డు అలాగే ఉంటుంది. ఇది ప్రతి పాఠశాలలో పూర్తి రికార్డు గా ఉంటుంది. ఈ ఐ డి కోసం ఆధార్ కార్డు నమోదు, విద్యార్థి తల్లిదండ్రుల మొబైల్ నంబర్ అవసరం. విద్యార్థి పేరు, తరగతి, బ్యాచ్, పాఠశాల, రాష్ట్రం సమాచారం నమోదు చేయడం జరుగుతుంది. ఇవన్నీ పాఠశాలలో లేదా సంబంధిత ఏజెన్సీలో నమోదు అవుతాయి.ఇంతటి ప్రాముఖ్యతను తీసుకొస్తున్న అపార్ అనుసంధానం కోసం, ఆధార్ కేంద్రాలను చిన్నగొట్టిగల్లు మండలంలో తక్షణమే ఏర్పాట్లు చేయాలని పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



వార్తకు స్పందించిన చిన్నగొట్టిగల్లు ఎంపీడీఓ గిడ్డయ్య చిన్నగొట్టిగల్లు మండల కేంద్రం జడ్పీహై స్కూల్ నందు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం నుంచి 4రోజులు పాటు నిర్విరంంగా ఆధార్ కేంద్రం పనిచేస్తుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్ ను ఒక్క కార్డుతో తెలియజేయాలన్న లక్ష్యంతో,ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న,ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అ.పా.ర్)కు చిన్నగొట్టిగల్లు మండలం లో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో విద్యార్థుల సమస్యలు అన్నింటికీ అడ్డంకులుగా మారాయన్నారు .ఆధార్ కార్డు తప్పులను సవరించుకోవడానికి చిన్నగొట్టిగల్లు మండలంలోనే ఆధార్ సెంటర్లు లేకపోవడం సమస్య మరింత జటిలంగా మారడంతో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి ఆధార్ ఒక గుర్తింపు కార్డుగా మారిపోయింది. అలాగే విద్యార్థులకు కూడా ఓ గుర్తింపు నిచ్చే అపార్ కార్డ్ రాబోతున్నది . ఇది ఇప్పుడు దేశంలోని ప్రతి విద్యార్థికి అవసరం . భవిష్యత్తులో వివిధ పాఠశాలల్లో అడ్మిషన్ నుంచి ఉద్యోగాల భర్తీ వరకు విద్యార్థులకు ఈ కార్డు ఎంతో ఉపయోగపడనుంది. జాతీయ విద్యా విధానం లో 'ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ'. ఈ కార్డ్ 12 అంకెలతో ఉంటుంది. ప్రతి విద్యార్థికి సంబంధించిన పూర్తి సమాచారం డిజిటల్ రూపంలో 'అపార్ కార్డ్'లో సేవ్ చేయబడుతుంది. ఈ కార్డులో విద్యార్థి విద్యకు సంబంధించిన పూర్తి ఫ్రోఫైల్‌గా ఉంటుంది. విద్యార్థి అన్ని విద్యా, క్రీడలు, స్కాలర్‌షిప్ సమాచారం ఈ కార్డ్‌లో సేవ్ చేసి ఉంటాయి. విద్యార్థి ఎంత వరకు విద్యను పూర్తి చేశాడు. అతనికి ఎలాంటి అవార్డులు, సర్టిఫికెట్లు వచ్చాయి? ఇది వారి విద్యా నాణ్యత, క్రీడా నైపుణ్యాల గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. విద్యార్థి పాఠశాల మారినప్పటికీ ఈ రికార్డు అలాగే ఉంటుంది. ఇది ప్రతి పాఠశాలలో పూర్తి రికార్డు గా ఉంటుంది. ఈ ఐ డి కోసం ఆధార్ కార్డు నమోదు, విద్యార్థి తల్లిదండ్రుల మొబైల్ నంబర్ అవసరం. విద్యార్థి పేరు, తరగతి, బ్యాచ్, పాఠశాల, రాష్ట్రం సమాచారం నమోదు చేయడం జరుగుతుంది. ఇవన్నీ పాఠశాలలో లేదా సంబంధిత ఏజెన్సీలో నమోదు అవుతాయి. ఇంతటి ప్రాముఖ్యతను కల్గిన ఆపార్ అనుసంధానం కోసం, ఆధార్ కేంద్రాలను చిన్నగొట్టిగల్లు మండలంలో తక్షణమే ఏర్పాట్లు చేయడం తో విద్యార్థులు తమ ఆధార్ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎంపీడీఓ గిడ్డయ్య కోరారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనాలు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాణి,హెచ్ ఎం మృదులా,ఏ వో సతీష్ కుమార్, ఈ వో పి ఆర్ డి సోమశేఖర్ రెడ్డి డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి పంచాయతీ కార్యదర్శులు ,రామ్ మోహన్, గిరిబాబు బిల్ కలెక్టర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com


# కార్తీక మాసం లక్ష దీపోత్సవం

### కరిడికొండ గ్రామంలో శ్రీ మారెమ్మ గుడిలో దీప కాంతులు

**గుత్తి నవంబర్ 18 సూర్యా న్యూస్** మండల పరిధిలోని కరిడికొండ గ్రామంలో వెలసిన మారెమ్మ గుడిలో కార్తిక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి ఈ గుడి చరిత్ర గురించి ఆలయ పూజారి ధనుంజయ చెబుతూ గ్రామ పెద్దలు చెప్పిన ప్రకారం దాదాపు 300 సంవత్సరాల పూర్వం శ్రీకృష్ణదేవరాయ స్థానంలో శ్రీ మారెమ్మ తల్లి కరటిపండు గుత్తి పట్టణ పరిసరాల ప్రాంతాల ప్రజలకు కొంగుబంగారమై విరజిల్లినది కాలగర్భంలో అమ్మ దేవాలయము విగ్రహం శిథిలావస్థకు చేరినది తర్వాత కాలంలో గుంటుపుని వంశస్థులు సంజయ్ అన్న దంపతులకు అమ్మవారు స్వప్నంలో కనిపించి విగ్రహ ప్రతిష్ట చేయమని ఆదేశించింది ఆ తర్వాత వారి పుత్రుడు శివయ్య ధర్మపత్ని పుల్లమ్మ దంపతులచే విగ్రహ ప్రతిష్ట భావించినది ఇక్కడ ప్రత్యేకత ప్రతి నెల అమావాస్య తర్వాత వచ్చు రెండో సోమవారం విశేష పూజ కార్యక్రమం జరుగును ఆర్థిక సోమవారం 18వ తేదీ ఉదయం వారుకు అభిషేకము కుంకుమ అర్చన జరిగినది సంతానం లేని దంపతులకు సంతానం కావాలని సంతాన దీపం వెలిగించారు ఆ తర్వాత లక్ష దిగిపోస్తవం కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు ఆడపడుచులు దీపాలు వెలిగిస్తూ అమ్మవారిని ప్రార్థించారు విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు మరియు ఈ కార్యక్రమంలో సి హెచ్ వీర్రాజు అండ్ కో కంపెనీ వారు శాశ్వత అన్నదాన కార్యక్రమం జరపటం విశేషం..

## ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ కు అభినందనలు

**రాయదుర్గం నవంబర్ 18 సూర్య న్యూస్ :** స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ బి. అబ్దుల్ రెహమాన్ గుజరాత్ లోని హేమచంద్రా



చార్య విశ్వవిద్యాలయంలో 7 రోజులపాటు జాతీయ సమైక్యత శిబిరంలో బృందచర్చ, మేక్ ఇన్ ఇండియా, సైబర్ సెక్యూరిటీ, వ్యక్తిత్వ వికాసం, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, బృంద నృత్యం, సాంప్రదాయ వస్త్రధారణ మొదలైన కార్యక్రమాలలో పాల్గొని చక్కని ప్రదర్శన ఇచ్చి, తిరిగి వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా ఆర్ రఘురామమూర్తి వైస్ ప్రిన్సిపాల్ డా శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి .నారాయణ జి. కోదండరాములు దొడ్డ నాగప్ప , కామర్స్ అధ్యాపకులు పరిషా పిర్దోష్, వినోద్ కుమార్ , పాండురంగ తదితర అధ్యాపకులు అభినందించారు.

### ఎస్ ఆర్ ఐ టి కళాశాలలో

# ఎక్సపర్ట్ టాక్

**ప్రొద్దుటూరు నవంబర్ 18 సూర్య న్యూస్** సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కలశాలలో సోమవారం బి టెక్ సివిల్ విద్యార్థిలకు మైలవరం నీటిపారుదల శాఖ ఏఈఈ సుబ్బారావు చే అడ్వాన్స్ కాంక్రీట్ మెటీరియల్స్ విత్ అసోసియేషన్ ఆఫ్ ఎ సి సి ఈ అనే అంశంపై ఎక్సపెర్ట్ టాక్ నిర్వహించడం జరిగినది అని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి పేర్కొన్నారు . ఇందులో భాగంగా సుబ్బారావు మాట్లాడుతూ నూతన కాంక్రీట్ పద్ధతులు, టెక్నాలజీ,వాటి యొక్క స్ట్రెంత్,సివిల్ ఇంజనీరింగ్ లో ఉద్యోగ అవకాశాలు గురించి అవగాహనా కల్పించారు. సివిల్ హెచ్ ఓ డి సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీ పెంపొందించుకుంటూ భవిష్యత్తులో వినియోగించుకోవాలని అని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వేంకటేశ్వర రెడ్డి, హెచ్ ఓ డి లు పాల్గొన్నారు.




### విశాలాక్షి ఖాదీ సంస్థ ఆధ్వర్యంలో ఏసీ రిపేరు అండ్ మెయింటెనెన్స్

# శిక్షణా తరగతులు

**యాడికి నవంబర్ 18 సూర్య న్యూస్ :** విశాలాక్షి ఖాదీ సిల్క్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ఏసీ రిపేరు అండ్ మెయింటెనెన్స్ శిక్షణా తరగతులు సోమవారం స్టార్ పారడైజ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కె వి ఐ సి విజయవాడ వారి సహకారంతో విశాలాక్షి ఖాదీ సిల్క్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఆఫీస్ కెవిఐసి విజయవాడ ఆర్ ఎల్ ఎన్ మూర్తి, ఎస్బిఐ మేనేజర్ నవీన్ కుమార్, కెనరా బ్యాంక్ మేనేజర్ మధుసూదన్ నాయుడు, ఐడిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ కృష్ణారెడ్డి, పేరడైజ్ హై స్కూల్ హెడ్మాస్టర్ సంజీవ నాయుడు విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆర్ ఎల్ ఎన్ మూర్తి మాట్లాడుతూ గ్రామోద్యోగ్ వికాస్ యోజన కార్యక్రమంలో భాగంగా యువతకు నైపుణ్యాలను కల్పించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ నెల 18 నుండి డిసెంబర్ 02 వ తేదీ వరకు నిర్వహించడం ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతుందని, ఇందులో శిక్షణ పొందిన వారికి కె వి ఐ సి విజయవాడ వారి నుండి ధ్రువపత్రం, టూల్ కిట్ అందజేయడం జరుగుతుంది .



# ప్రజాసేవ ధ్యేయంగా గుప్త దానాల స్ఫూర్తి ప్రదాత తన తండ్రి మద్దిపాటి సత్యనారాయణ అని కుమారుడు మద్దిపాటి గంగరాజు తెలిపారు

**గోపాలపురం నవంబర్ 18 సూర్య న్యూస్ :** సోమవారం మద్దిపాటి గంగరాజు విలేకరులతో మాట్లాడుతూ పెద్దగూడెం ఎస్ సి బి సి మైనారిటీ సామాజిక వర్గాలకు చెందిన బరియల్ గ్రౌండ్ ప్రాంతంలో 50వేల రూపాయలు ఖరీదు చేసే బోరు నిర్మాణం ప్రార్ధనలు చేసి చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ తెదేపా నాయకుడు దివాంగత మద్దిపాటి. సత్యనారాయణ కుమారుడు మద్దిపాటి గంగరాజు పాత్రికేయులతో మాట్లాడుతూ తన తండ్రి 50 ఏళ్ల క్రితం కోమటి కుంట, గ్రామంలో పేదలకు ఇండ్ల స్థలాల నిమిత్తం రెండున్నర ఎకరాలు భూమిని దానంగా ఇచ్చారని, సత్యనారాయణ నగర్ అని పేరు పెట్టినారు.,ఇటీవల మృతి చెందిన తన తండ్రి జ్ఞాపకార్థం, గోపాలపురం గ్రామంలో సుమారు 9 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గంగరాజు తెలిపారు. పెద్దగూడెంకు సంబంధించిన సుమారు 1500 కుటుంబాలకు ఆయా కుటుంబాలలో చనిపోయిన వారిని భూస్థాపన చేసి వారి వారి ఇండ్లకు వెళ్లి స్నానాలు ఆచరించవలసి వచ్చేదని దీర్ఘకాలిక ఈ సమస్యకు నేడు పరిష్కారం చేపట్టాము



అన్నారు. ఆయా సామాజిక వర్గాల సమస్యలు దృష్టిలో ఉంచుకొని నేడు మంచినీటి బోరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో తన తండ్రి మద్దిపాటి సత్యనారాయణ గోపాలపురానికి సొసైటీని తీసుకువచ్చిన సందర్భంగా స్థానిక నాయకులు19 79 లో జగన్నాధపురం లో ఉన్న సొసైటీ ని, గోపాలపురం తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. గోపాలపురం సొసైటీ ప్రెసిడెంట్ గా అప్పుడు నియమించడం జరిగిందన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం పేద వృద్ధ వికలాంగ స్త్రీలకు వృద్ధులకు సుమారు 7 లక్షల రూపాయలు విలువైన దుప్పట్లు చీరలు ఇతర సామాగ్రి అందించామన్నారు. స్థానిక టాక్సీ స్టాండ్ కు షెల్టర్ ఏర్పాటు 50,000, గంగానమ్మ గుడికి ఫ్లోరింగ్ నిర్మాణం30,000, గోపాలపురం లోని మూడు బస్ షెల్టర్ల వద్ద ఒక్కొక్కటి 25,000 విలువ గల స్త్రీలకు టాయిలెట్ల నిర్మాణం, పోలీస్ స్టేషన్ కు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెలుగు పాఠశాలకు రూ 25 వేల రూపాయల విలువైన రెండు ఇన్వర్టర్లను అందజేసినట్లు గంగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం పాస్టర్ దాసన్న, టీ గాబ్రియేలు, బత్తిన ప్రవీణ్ కుమార్, కిరీటి భూషణ్, మాజీ సర్పంచ్, తానేటి .వీరరాఘవులు, తెలుగుదేశం పార్టీ నాయకులు అనిశెట్టి త్రిమూర్తులు, ప్రకాశం, వీర రాఘవులు కిషోర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

### ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు,పట్టాలు

# వెంటనే మంజూరు చేయాలి

**గోరంట్ల నవంబర్ 18 సూర్య న్యూస్** సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు సోమవారం గోరంట్ల మండలం లోని ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లను కట్టించి నిరుపేదలను ఆదుకోవాలని గోరంట్ల మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు, అలాగే గత 5 సంవత్సరాల నుండి తహసిల్దార్ కార్య లయం చుట్టూ తిరిగి కార్మికులకు పేద ప్రజలకు న్యాయం జరగలేదన్నారు, ఇకనైనా పేదల పక్షాన మండలాధికారులు ఆలోచించి పేదలకు న్యాయం చేయవలసిందిగా భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేశారు ,గోరంట్ల మండల తహసీల్దార్ మారుతి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ప్రజల పక్షాన ఇండ్లు జాగాలుకు పోరాటం చేయడం అనేది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మంచిదే,తప్పని సరిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి లు సురేష్ బాబు, సి వెంకటేష్, వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ, మహేష్, కృష్ణప్ప, వి. బాబు,శంకర,మల్లికార్జున, బి చంద్ర, సి. శ్రీనివాసులు, పురుషోత్తం, కే శ్రీనివాసులు, శివశంకర్, రామచంద్ర, మునీంద్ర ,గంగాదేవి, రేఖ తదితరులు పాల్గొన్నారు.




### పేదవారికి ఇంటి స్థలాలు

# మంజూరు చేయండి

### సిపిఐ శింగనమల నియోజవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి

**బుక్కరాయసముద్రం నవంబర్ 18 సూర్య న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ వార్డు సచివాలయం దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మెమొరం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి బుక్కరాయసముద్రం మండలం కార్యదర్శి మరి స్వామి వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ హాజరయ్యారు మరియు ఈ సందర్భంగా సిపిఐ శింగనమల నియోజవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటి స్థలం నిర్మాణం కోసం గ్రామంలో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ఇస్తామని చెప్పారు కానీ ఇంతవరకు ఎక్కడగానే గృహ నిర్మాణం కోసం కేటాయించకపోవడం లేదని పేదవారికి ఇప్పటికైనా గుర్తించి ఇంటి స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శిలు శ్రీనివాస రావు తిరుపతయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద తిరుపతి రాఘవేంద్ర కాలనీ సెక్రెటరీ నాగేంద్ర అనంతసాగర్ కాలనీ సు ఏబీపర్ధన్ కాలనీ ఈశ్వర్ కర్ణ ఐలమ్మ కాలనీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ దర్శించుకున్న తెలంగాణ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ

**విజయవాడ నవంబర్ 18 సూర్య న్యూస్** విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య, ఐఏఎస్ సోమవారం అమ్మవారి నీ దర్శించుకునేందుకు ఆలయమునకు విచ్చేయగా ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు వీరికి స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదార్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం మరియు చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దేవాదాయ శాఖ అదనపు కమీషనర్, చీఫ్ ఇంజినీర్, సీనియర్ ఇంజినీర్, స్థపతి మరియు బృందం విచ్చేశారు.



## యువ ఉత్సవ్- 2024 పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ నవంబర్ 18 సూర్య న్యూస్** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం విజయవాడ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువ ఉత్సవ్ – 2024 పోస్టర్ ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో డిస్ట్రిక్ యూత్ కో–ఆరినేటర్ సుంకర రాము సోమవారం ఎంపి కేశినేని శివనాథ్ కలిశారు. ఎనికేపాడులోని విజయఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ వుమెన్ కళాశాలలో ఈ నెల23 వతేదీ జిల్లా స్థాయిలో యువ ఉత్సవ్ –2024 జరగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ప్రొగ్రామ్ కో–ఆరినేటర్ బి.వినోద్ కుమార్ పాల్గొన్నారు.



# ప్రత్యేక ఆధార్ క్యాంప్ లు సద్వినియోగం చేసుకోండి

### గ్రామ/వార్డు సచివాలయాల జిల్లా అధికారి. పి ఎస్ కుమార్

**పాడేరు నవంబర్ 18సూర్య న్యూస్:** గ్రామ/వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19 వ తేదీ నుండి 22 వ తేదీ వరకూ(4 రోజులు) మరియు 26వ తేదీ నుండి 29వ తేదీ వరకూ(4 రోజులు) ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంప్ లు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి శ్రీ P.S. కుమార్ కోరారు. ఈ విడతలో గిరిజన సంక్షేమ శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు అనాధ శరణాలయాలకు ప్రాధా న్యత ఇచ్చి, ఆధార్ కార్డు లేని వారికి నమోదు చేయించడానికి కృషి చేయాలన్నారు. అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆధార్ కార్డు లేని 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా ఆధార్ కార్డు నిమిత్తం నమోదు చేయించాలని సూచించారు. ఆధార్ కార్డు లేని పిల్లల జాబితాలను మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ నమోదు తో పాటు, బయోమెట్రిక్ అప్డేట్స్, డాక్యుమెంట్స్ అప్డేట్ చేయించుకోవచ్చని తెలియచేసారు.



### ఆంధ్రప్రదేశ్ ఖాదీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

# ఒక నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**యాడికి నవంబర్ 18 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని చేనేత కుటుంబానికి చెందిన గుండా నాగరాజు కుటుంబం అనారోగ్యంతో బాధపడుతు న్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ సంస్థల సమాఖ్య సెక్రటరీ గుండా నారాయణస్వామి తమ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఈ రఘునాథ్ మరియు కమిటీ సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి కె వి ఐ సి విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ మూర్తి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఖాదీ సంస్థ సెక్రటరీలు లింగం చంద్రశేఖర్, మురళి, గుండా ఓబులేష్, చింతా తిరుమలేష్, కుండా లక్ష్మీనారాయణ, గుద్దిటి రామప్ప, గుద్దిటి శ్రీనివాసులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

# విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

**రాయదుర్గం నవంబర్ 18 సూర్య న్యూస్** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని జూనియర్ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థుల తల్లి తండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా కే వీరేష్ మాట్లాడుతూ. తల్లిదండ్రులకు సూచనలు నిర్వహించారు. క్రమశిక్షణ సమయపాలన పాటించే విధంగా చూసుకోవాలని ఇంట్లో రాయించేటువంటి బాధ్యత కూడా తల్లిదండ్రుల పై ఉందని అధ్యక్షులు కె వీరేష్ తెలిపారు.






కళాశాల కు వస్తున్నారా లేదా ఎక్కడికి వెళ్తున్నారు అనేటువంటిది మీరు కూడా గమ నించాలని కోరారు. 15 రోజులు ఒకసారి కళాశాలకు వచ్చి అదేపక్కులతో చర్చించి విద్యార్థుల యొక్క విద్య ఎలా అనేటువంటిది తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 19 నవంబర్, 2024

## సైబర్ నేరాలపై విద్యార్థులు...
# అవగాహన కలిగి ఉండాలి

: ఎస్ఐ మధుసూదన్

**ప్యాపిలి నవంబర్ 18 సూర్య న్యూస్ :** ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు,





బంధువులకు, స్నేహితులకు వివరించాలని ప్యాపిలి ఎస్ ఐ మధుసూదన్ అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ, సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు అంశాలపై సోమవారం మండల పరిధిలోని ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు భద్రతపై, హెల్మెట్ ఉపయోగం గురించి, మహిళా భద్రతకు 100 డైల్ ,సైబర్ నేరలకు టోల్ ఫ్రీ 1930 గురించి వివరించారు. సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల పై, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థి, విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ మురళి కృష్ణ, మహిళ పోలీస్, లక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన
# జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు నవంబర్ 18సూర్య న్యూస్ :** స్థానిక బీసీ సంక్షేమ భవన్ లో శ్రీ భక్త కనకదాసు జయంతోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ





శాఖ మరియు జిల్లా వెనుకబడిన తరగతుల సహకార సంఘం లిమిటెడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు. ఈ కార్యక్రమం లో జిల్లా బి,సి సంక్షేమ మరియు సాధికారిక అధికారి శ్రీమతి పి. వెంకటలక్షుమ్మ, బి.సి. కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, రాష్ట్ర స్థాయి కురువ సంఘం డైరెక్టర్లు కే.రామ కృష్ణ,కె. వెంకటరాముడు, కే.ఉదయ్ కుమార్ మరియు కురువ సంఘం నాయకులు మాజీ జడ్ పీ చైర్మన్ బత్తిన, వెంకరరాముడు, బి. మురళీమనోహర్, కర్నూలు జిల్లా గొర్రెల సంక్షేమ సంఘం అద్యక్షులు శ్రీనివాసులు, కార్పోరేటర్ పరమేష్ , మద్దిలేటి మరియు మధు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు


**విడవలూరు నవంబర్ 18 సూర్య న్యూస్** విడవలూరు శాఖ గ్రంథాలయం నందు సోమవారం నాడు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు వ్యాసరచన చిత్రలేఖన పోటీలు విద్యార్థి విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విడవలూరు పంచాయతీ సెక్రెటరీ హరి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. విద్యాలయం యొక్క ఉపయోగాలు గురించి తెలియజేశారు. పిల్లలు పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పోటీ మనస్తత్వం కలిగి ఎదగాలన్నారు. ఫోను ను ఉపయోగించకూడదని పట్టుదలతో లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు , లైబ్రరీయన్ నిరూప పాల్గొన్నారు.

# 22న ఆలయ భూములు కౌలు వేలం పాట

**విడవలూరు నవంబర్ 18 సూర్య న్యూస్ :** ఈనెల 22వ తేదీన విడవలూరు మండల కేంద్రంలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయ భూములు కౌలుకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో యానాదయ్య తెలిపారు. ఈ వేలం పాటలు దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఆమోదం మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 2025 నుండి 2027 వరకు లీజు కాలపరిమితి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## పలు సమస్యలు పైన తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి కి
# వినతి పత్రం అందించిన సిపిఎం పార్టీ నాయకులు

**యాడికి నవంబర్ 18 సూర్య న్యూస్ :** మండలంలోని తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి పలు సమస్యల పైన వినతిపత్రం అందించడం జరిగిందని మండల సిపిఎం నాయకులు



తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోమంటూనే ట్రూఅప్ చార్జీల పేరుతో 20 వేల కోట్ల రూపాయలను ప్రజలపై వేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని, ఈ ట్రూ అప్ చార్జీలు ఉపసంహరించుకొంటు రెగ్యులేటరీ తెలియచేయాలని, లేదా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరుతున్నామని తెలియజేశారు. ఇంకా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి,పగలకొట్టాలని పిలుపునిచ్చి ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగించడానికి సరికాదని,తక్షణమే స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకులు, కూరగాయలు,వంట నూనె ధరలు ఆకాశం అంటాయి 5,7 నెలల్లోఎన్నడు లేనంతగా ఈవారంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వం లెక్కలే చెబుతున్నాయి. కనుక రేషన్ షాపులో ప్రజలకు నిత్యావసర సరుకులు ఇవ్వాలని, రాష్ట్రంలో మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు పెరుగుతున్నాయి. ఆచూకీ కనపడని ఆడపిల్లల సంఖ్య పెరుగుతున్నది. గత ప్రభుత్వానికి భిన్నమైన పాలన అందిస్తామని కూటమి వాగ్దానాలు అమల్లోకి రాలేదు. సత్యసాయి జిల్లాలో చిలమత్తూరు సంఘటన మరువక ముందే,రామగిరి మండలంలో ఈ నెల 11 న 75 సంవత్సరాల వృద్ధురాలి పై అత్యాచారం జరిగింది. మద్యం షాపులు విచ్చలివిడితనం,సమయాలు పెంచడం బెల్టు షాపులకు తెరదీయడం ఈ రకమైన హింసను మరింత పెంచుతాయని తెలిపారు. డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి. ఇల్లు లేని ప్రజలందరికీ 3సెంట్లు స్థలం ఇచ్చి ప్రభుత్వమే పూర్తిగా ఇల్లు నిర్మించి ఇవ్వాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండు చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ యాడికి మండల కార్యదర్శి ఎస్.బషీర్ అహమ్మద్, టౌన్ కార్యదర్శి మాయకుంట్ల మోహన్,యు.చిన్న సంజీవులు, వి.శ్రీనివాసులు,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో భక్తుల రద్దీ

## మల్లన్న దర్శనానికి పోటెత్తిన భక్తజనం

### మల్లన్న సన్నిధిలో వైభవంగా సాగుతున్న కార్తీక మాసోత్సవాలు...భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ పూజా వేళల్లో మార్పు

### క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారం అందచేత...దేవస్థాన సిబ్బందికి ప్రత్యేక విధులు

**శ్రీశైలం(దేవస్థానం) నవంబర్ 18 సూర్య న్యూస్ :** శ్రీశైల క్షేత్రంలో కార్తీక మాసోత్సవాలు వైభవంగా







కొనసాగుతున్నాయి. కార్తీక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని క్షేత్రానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో క్షేత్ర పురవీధులన్నీ రద్దీగా కనిపించాయి. భక్తులు వేకువ జాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లలో బారులు దీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు శని, ఆది, సోమ రోజుల్లో స్వామివారి అలంకరణ దర్శనం మాత్రమే కల్పిస్తున్నారు. ఉదయం నుంచే భక్తులు ఆలయ ఉత్తర మాఢ వీధి ప్రాంగణం వద్ద, దేవాలయం ఎదురుగా ఉన్న గం గాధర మండపం వద్ద విశేష పూజలు నిర్వహించుకుని దీపారాధనలను జరిపారు.





**దర్శనం ఏర్పాట్లు..** వేకువజామున 3గంటలకు ఆలయద్వారాలు తెరచి,ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున 4.30గంటల నుంచి సాయంకాలం 4గంటల వరకు దర్శనాలు కల్పించబడుతు న్నాయి. అదేవిధంగా తిరిగి సాయంత్రం 5.30గంటల నుంచి రాత్రి 11గంటల వరకు దర్శనాలు కొనసాగాయి. భక్తులందరికీ సౌకర్య వంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీకమాసంలో శ్రీస్వామివారి గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషే కాలు నిలుపుదల చేసి అందరికీ శ్రీస్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు.


**క్యూలైన్లలో అల్పాహారం..** కార్తీక మాసమంతా క్యూకాంప్లెక్సో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు, మంచినీరు అందజేయబడుతున్నాయి. అలాగే భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసా దాల వితరణ చేయబడుతున్నా యి. కార్తీక మాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవస రమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలను అందుబాటులో ఉంచారు.

**లక్ష దీపోత్సవం, పుష్కరిణికి దశవిధ హారతులు..** కార్తీక మాసంమూడో సోమవారం పురస్కరించుకొని సాయంత్రం ఆలయ పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషంగా పూజాధికాలు జరిపి అనంతరం పుష్కరిణికి దశవిధ హారతులను ఇచ్చారు.

## నువ్వు ఇచ్చే రక్తం ఒకరికి దానం
# మరొకరికి ప్రాణం

### లెజెండ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 18 సూర్య న్యూస్** నువ్వు ఇచ్చే రక్తం ఒకరికి దానం కానీ ఒకరికి ప్రాణం అని లెజెండ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ పేర్కొన్నారు. సోమవారం




చిప్పగిరిలో బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గుంతకల్లు పట్టణంలోని పద్మావతి హాస్పిటల్ నందు ఎనిమిది నెలల గర్భవతి లీలావతి అనే పేషెంట్ కి ఏబీ పాజిటివ్ రక్తం అవసరం కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ సంప్రదించగా రక్తదాత ఏబి పాజిటివ్ గుంతకల్లు మోదీనాబాద్ ఉమా మహేష్కు సమాచారం ఇవ్వగా అతను ఒక్క ఫోన్ కాల్తో స్పందించి అతను వెంటనే గోపి బ్లడ్ బ్యాంకుకు వచ్చి రక్తదానం చేశాడు సకాలంలో స్పందించిన రక్తదాత ఆయుష్షు ఆరోగ్యం బాగుండాలని ,మనసు పూర్తిగా లెజెండ్ టీం కోరుకుంటున్నట్టు తెలిపారు. రక్తదానంలో పాల్గొన్నవారు పేషెంట్ వాళ్లు చిప్పగిరి భోజిరాజు, పద్మావతి ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, రక్తదాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాముల గౌతమ్ (13)గల్లంతు



**దేవరపల్లి నవంబర్18సూర్య న్యూస్ :** మండలం లో దేవరపల్లి గ్రామంలో ఏడుగురు విద్యార్థులు పోలవరం కుడి కాలువకి ఈతకు వెళ్ళగా పాముల గౌతమ్ 13 అనే విద్యార్థి గల్లంతు అయినా విషయం వెంటనే స్పదించి తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు విపత్తు నిర్వహణ శాఖఅధికారులను పోలీసు అధికరులకు గౌతమ్ ఆచూకీ కోసం మరియు తక్షణ బొట్లు తెప్పించి ఆపరేష చేయవలసిందిగా అధికారు లను అధికారులు ఆదేశాలను పంపించిట్లు తెలిపారు.

## ఐదు లక్షలతో పేదలకు
# గృహ నిర్మాణాలు చేపట్టాలి

**రాయదుర్గం నవంబర్ 18 సూర్య న్యూస్ :** ఇల్లు లేని నిరుపేదలతో వినతి పత్రం అందజేశారు. గుమ్మగట్ట మండలంలోని తాళ్లకేరా సచివాలయం లో సీపీఐ పార్టీ గా అధికారులకు లబ్ధిదారులతో



కలిసి అర్జీలు సమర్పించడం జరిగింది అన్నారు గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదు అన్నారు. సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయులు ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళింది అన్నారు 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు స్థలాల పట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారు ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని పేదలు చెప్తున్నా వైసీపీ ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళింది. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు పట్టాలు నిరుపయోగకంగా మారాయి ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల హామీ అనంతరం ఇచ్చిన హామీని త్వరితగతిన ప్రారంభించాలి ప్రతి పేద ఇంటికి 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం కూడా జరిగిందన్నారు ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే కానీ సిమెంట్ ఇసుక ఇనుము వాటి పరికరాలు విపరీతంగా ధరలు పెరిగిన సందర్భం అందుకు ఇనుము ఇసుక తదితర పరికరాలు ఉచితంగా ఇవ్వాలన్నారు. 5 లక్షలకు పెంచి గృహ నిర్మాణాలు చెప్పటాలనీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దేవరాజు రామాంజి భద్రి మహిళలు లక్ష్మి వద్రమ్మ అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు , వక్తృత్వ, క్విజ్ మరియు క్రీడల పోటీలు

**మంత్రాలయం నవంబర్ 18 సూర్య న్యూస్** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా సోమవారం అగ్నిమాపక శాఖ వారు మంత్రాల యం గ్రంథాలయ అధికారిని ఆఫీస్ జె.వసంత లక్ష్మి గ్రంథాలయం నందు ఎంపీయూపి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు చిత్ర లేఖనం వ్యాస రచన, వక్తృత్వ పోటీలు ,క్విజ్ మరియు స్కిప్పింగ్,షాట్ పుట్ ఆట ను నిర్వహించారు. ఈ పోటీల్లో 35 విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో సంఖ్య 20 మంది బాలురు, 15 మంది బాలికలు ఉన్నారు.



# పోడు భూములకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలి

### టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్

**చర్ల నవంబర్ 18 సూర్య న్యూస్ :** పోడు పట్టాలు వచ్చిన భూములకు త్రి ఫేస్ విద్యుత్ లైన్ అనుమతితోపాటు వ్యవసాయ బోరు బావులు నిర్మించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టిఏజిఎస్ )జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం భద్రాచలం ఐటీడీఏ పిఓ కి వినతిపత్రం అందజేశారు.. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల పరిధిలోగల సత్యనారాయణపురం గ్రామం కు సంబంధించిన 180 కుటుంబాలు సుమారు 500 ఎకరాల సాగులో ఉన్నాయని ఆదివాసీ పోడు రైతులు మాకు పట్టాలు అయితే వచ్చాయి గాని సరైన పంటలు వేసుకోవడానికి సాగు నీరు అందించడానికి అవకాశం లేదని ఆ భూములకు వ్యవసాయ బోర్లు త్రీఫేస్



విద్యుత్ సౌకర్యం కల్పించాలని. ఐటీడీఏ పీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని. ఆకాశం మీద ఆధారపడి పత్తి. మిర్చి వేస్తున్నాం అని కారం పుల్లయ్య వాపోయారు. అనుకూలంగా స్పందించిన ఐటీడీఏ పీవో రాహుల్ అదేవిధంగా త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం వ్యవసాయ బోర్లు అనుమతి మీ గ్రామపంచాయతీలో గ్రామసభ జరిపి మీ సమస్యను పరిష్కారం చేస్తానని ఐటీడీఏ పీవో హామీ ఇచ్చారు. అదేవిధంగా కారం మాట్లాడుతూ చర్ల మండలం విజయ కాలనీ సంబంధించిన ఆదివాసి రైతులు రెవెన్యూ పట్టాలు 23 మందికి ఉన్నాయి కానీ సొంతంగా వ్యవసాయ బోర్లు , త్రీఫేస్ విద్యుత్ లైన్ కు డిడి కట్టేంత స్తోమత లేని కారణంగా తమరు మాకు మా భూములకు పంట బోర్లు, త్రి ఫేస్ విధి సౌకర్యం కల్పించి మమ్మల్ని ఆదుకోగలరని ఆ ఆదివాసి మహిళా రైతులు పివో ను కోరారు, సానుకూలంగా స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తాం అని ఐటీడీఏ పీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఏజీఎస్ భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, చర్ల మండలం ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, ఆదివాసి రైతులు శ్యామల కాంతయ్య, పర్శిక రామ్ కిరణ్, గట్టుపల్లి సురేష్, సోడి నాగమణి ,సోయం రవి, కారం మహేష్, తెల్లం నాగేశ్వరావు, తుర్రం సమ్మక్క పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.